# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 395 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, బుధవారం.25.06.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## తెలంగాణ పల్లెలకు కొత్త కళ

**రాష్ట్రవ్యాప్తంగా త్వరలో నూతనంగా 1.148 గ్రామ పంచాయతీ , 1,148 అంగన్వాడీ భవనాలకు శంకుస్థాపన**




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 24**

ప్రతి మండలంలో నూతనంగా రెండు గ్రామ పంచాయతీ భవనాలు, రెండు అంగన్వాడీ భవనాల చొప్పున నిర్మాణం ఇప్పటికే 813 అంగన్వాడీ, 549 గ్రామ పంచాయతీల భవన నిర్మాణాలకు స్థలాల గుర్తింపు శర వేగంగా భావన నిర్మాణాలకు స్థలాలను గుర్తించిన అధికారులు యూనిక్ డిజైన్తో త్వరలో పనులు ప్రారంభం Dr. దనసరి సీతక్క (పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి)

## గాంధీ భవన్లో ధర్నాలపై సీఎం ఆగ్రహం!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 24**

గాంధీ భవన్లో ధర్నాలు చేయొద్దని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ నేతలపై సీరియస్ అయ్యారని తెలుస్తోంది. పార్టీలో క్రమశిక్షణ ముఖ్యమని, ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారని సమాచారం. అటు యాదవులను పట్టించుకోవట్లేదని పీఏసీ సమావేశంలో అంజనీకుమార్ యాదవ్ రేవంత్ దృష్టికి తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. తమకు సరైన ప్రాధాన్యత ఇవ్వట్లేదని, అసంతృప్తి నెలకొందని చెప్పినట్లు సమాచారం.

## హరీష్ రావు దెబ్బకు దిగివచ్చిన కాంగ్రెస్ సర్కార్.

### ఫలించిన బిఆర్ఎస్ రైతు ధర్నా



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 24**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వకుంటే ఔటర్ రింగ్ రోడ్డును దిగ్బంధిస్తామని మొన్న శనివారం జిన్నారం రైతు ధర్నాలో మాజీ మంత్రి హరీష్ రావు హెచ్చరించారు.ప్రభుత్వం దిగివచ్చి రైతుల ఖాతాలో రైతుభరోసా నిధులు విడుదల చేశారు.

## 2033 వరకు కాంగ్రెస్తో అధికారం సీఎం రేవంత్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 24**

2033 వరకు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని సీఎం రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. 1994-2004 2 టిడిపి 2004-14 ?? కాంగ్రెస్, 2014-23 వరకు టి ఆర్ ఎస్ రెండేసి సార్లు అధికారంలో ఉన్నాయని తెలిపారు. అలాగే 2023-2033 వరకు కాంగ్రెస్ పదేళ్లు తప్పకుండా అధికారంలో ఉంటుందన్నారు. బూత్ స్థాయిలో పార్టీ బలంగా ఉంటే సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థంగా చేరవేయొచ్చని, వెంటనే పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని నేతలకు సూచించారు.

## అటవీ అధికారులు అడవిని కాపాడుతున్నారా!

**ఆడవాళ్ల గౌరవాన్ని మంట కలుపుతున్నారా..!**
**ప్రకృతి పరిరక్షణ పేరిట!**
**అనాగరికపు నరరూపాల ఆగడాల రాక్షస నాట్యాలు చేస్తున్నారా...?**
**ఆదివాసీ ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని మంట కలుపుతున్నారా..!"**
**అటవీ శాఖ అధికారుల చేతిలో ఆదివాసీల మానవత్వం అణచివేస్తున్నారా..?**
**గిరిజనుల బతుకుబండిని బూట్లతో తన్నిన అటవీ అధికారుల రాక్షస చరిత్ర..!**
**నిలువెత్తు నిదర్శనానికి సాక్ష్యంగా మిగులనుందా..!**
**చుంచు కుమార్ ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు**

**భద్రాచలం ప్రత్యేక ప్రతినిధి నివాస్ న్యూస్ జూన్ 24:**

అటవీ అధికారులుగా వచ్చినవాళ్లు...

ఆడవాళ్ల గౌరవాన్ని అటవీకి అర్పించారా?

బాధితులైనవి బండలు కాదు... బతుకులే!

భూమికి బతుకును కట్టబెట్టిన గిరిజనుల జీవితాల్లో బూటుతో తన్నిన బూటకపు అధికార పర్వం!

2025 జూన్ 20.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం ఇరవెండి పంచాయతీ.

ఆదివాసీ మహిళలు చెప్పిన ఒకే మాట:

"మా భూములు లాక్కోవద్దు "

అదే మాట వారికి శాపంగా మారింది. ఎందుకంటే

నైటీలు చింపబడ్డాయి

బూట్లతో తన్నబడింది

ప్యాంటు జిప్పు తీసి చూపించి అమానుషంగా ప్రవర్తించారు

పిల్లల కళ్లముందే ఆచేతనంగా ఎగతాళి చేశారు

పక్కనే ఉన్న అంగన్వాడీ టీచర్ వీడియో తీస్తే ఆమెనూ బెదిరించటం, ఆమె గౌరవాన్నీ లాఠీతో కొట్టటం ఇదేం రక్షణ వ్యవస్థ?

ముఖ్యమైన ప్రజా నిలుపులు:

"పదవి ఒంటి మీద కప్పుకున్న శిరస్త్రాణం కాదు బాధ్యతలు మోసే శాపమే!"

"ఆడబిడ్డల నైతికతను నిందల బురదలో తోసేవారు పర్యావరణం కాపాడుతారట!"

"నియమాలు లేని రక్షణ వ్యవస్థ, న్యాయం లేని పాలనంటే అది రాజ్యం కాదు రౌద్రం!"

"ధనముల వంచన ధర్మాన్ని చెక్కుచెదరనిది,
అధికార మత్తులో మానవతా మతిమరుపు,
దయవల్ల రక్షించు రాజు లేని చోట,
అరణ్యం కానిది – ఇదే అబద్ధ రాజ్యం!"

చుంచు కుమార్ – ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు స్పందన:

"ప్రభుత్వం కళ్లెదుటే ఆదివాసీ మహిళల గౌరవం నేలచూపులు చూసింది.

ఇలాంటి చర్యలే నక్సలిజానికి విత్తనాలు.

తొమ్మిది మాసాలు మోసిన మాతృగౌరవాన్ని కొద్ది నిమిషాల్లో తురుముకునే అధికారుల వ్యవస్థకు ఇదే ప్రజా తీర్పు!"



"ఒసేయ్ రాములమ్మ ఒక సినిమా కాదు అది ప్రతి గిరిజన బిడ్డ గుండె కోత!"

ఇది సంఘటన కాదు ఇది చరిత్రకే మచ్చ:

పది ఏళ్లలో అడుగడుగునా వేర్లు వేసిన గిరిజన జీవనధారను

బూట్లతో నుజ్జున చేసిన వాస్తవిక వ్యవస్థపై నిలదీయాల్సిన సమయం ఇది.

వారు చెప్పినట్టే:

"60 వేల రూపాయలు వసూలు చేసి, మా పొలంలోనే బీరు, కోడి పార్టీలతో జైత్రయాత్ర!"

ఇది ఫారెస్ట్ డ్యూటీ కాదు ఇది దుశాసన ధిక్కారం!

ప్రజా ధర్మ పార్టీ డిమాండ్స్:

ఇలాంటి అధికారులపై చట్టపరమైన శాఖలు వెంటనే చర్యలు తీసుకోవాలి

బాధితులకు సురక్షిత నివాసం, న్యాయం, ఆదరణ కల్పించాలి

పాలనా వ్యవస్థలో క్రమశిక్షణ, సమగ్ర పర్యవేక్షణను తప్పనిసరి చేయాలి

ఆదివాసీల రాజ్యాంగ హక్కులకు భంగం కలిగించే అధికారులను విధిగా పదవి నుంచి తొలగించాలి

"పాలకులు పట్టించుకోకపోతే ప్రజలే తలెత్తే సమయం వచ్చింది!"

"అడవిని కాదు మనిషి గౌరవాన్ని కాపాడండి!"

"ఈ చీకటిని చిదిమే అగ్ని చీకటి బాటలో కాదు ప్రజా బలగాల్లో ఉంటుంది!"

## కాళేశ్వరం ప్రాజెక్టు అనేది అది ఒక అతిపెద్ద అవినీతి ప్రాజెక్టు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 24**

38 వేల కోట్లతో పూర్తి అవ్వాల్సిన ప్రాజెక్టు బిఆర్ఎస్ నాయకుల కమిషన్ల కొరకై లక్ష 20 వేల కోట్లకు పెంచి కాళేశ్వరం ప్రాజెక్టును ఒక ఏటీఎంల వాడుకున్నారు ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులతో కుమ్మక్కై నాయకులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అధికారుల పైన మాత్రమే చర్యలు తీసుకుంటూ అవినీతికి పాలుపడ్డ కెసిఆర్ ను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు ప్రాజెక్టు కట్టడం పూర్తి అవకముందే కూలిపోయిన ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని అనడం సిగ్గుచేటు కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ ఎత్తున అవినీతి జరిగింది కనుకనే కేంద్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదు ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ తో కుమ్మక్కు కాకుండా జరిగిన




అవినీతిపై పూర్తిస్థాయి విచారణ జరిపించి కెసిఆర్ మరియు బిఆర్ఎస్ నాయకులపై తగు చర్య తీసుకోవాలి కేంద్ర రక్షణ సహాయక మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ డిమాండ్

## అమరావతిలో 10వేల మంది కార్మికులతో పనులు

**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 24**

అమరావతి నిర్మాణం ఊపందుకుంది. అక్కడ మూడు షిఫ్టుల్లో కార్మికులు పనిచేస్తున్నారు. మొత్తం పది వేల మంది అమరావతి నిర్మాణ పనుల్లో బిజీగా ఉన్నారని మంత్రి నారాయణ తెలిపారు. త్వరలో ఈ సంఖ్య మరింత పెరగనుంది. ప్రభుత్వ భవనాలకు సంబంధించి గతంలో నిలిచిపోయిన పనులను .. మళ్లీ టెండర్లు వేసి పనులు ప్రారంభించారు. ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన తర్వాత కాంట్రాక్టర్ సంస్థలు పనులు శరవేగంగా చేస్తున్నాయి. ప్రభుత్వ నిర్మాణాలతో పాటు ప్రైవేటు కంపెనీలు కూడా తమకు కేటాయించిన స్థలాల్లో పనులు ప్రారంభిస్తున్నాయి. స్థలాలు పొందిన ప్రతి ఒక్కరికీ .. నిర్మాణాలు ప్రారంభించడానికి ఆరు నెలల సమయం ఇచ్చారు. ఈ లోపు పూర్తి స్థాయిలో పనులు ప్రారంభించకపోతే స్థలాలు రద్దు చేస్తామని ప్రకటించారు. గెయిల్ ఇండియా, అంబికా దర్బార్ బత్తి కంపెనీలు.. ఆసక్తి చూపకపోవడంతో వాటికి స్థలాలను రద్దు చేశారు. చాలా కంపెనీలు ఆరు నెలల్లో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చాయి. ప్రారంభించకపోతే ఆ



కేటాయింపులను రద్దు చేయనున్నారు.రెండు, మూడేళ్లలో విజుబుల్ డెవలప్‌మెంట్ ను అమరావతిలో ప్రజల ముందు ఉంచాలని నిర్ణయించుకున్నారు. అదే సమయంలో అమరావతి విస్తరణ ప్రణాళికల్ని కూడా అమలు చేస్తున్నారు. ఎయిర్ పోర్టుతో పాటు వివిధ సంస్థలకు అవసరమైన భూమిని.. భూమీకరణలో సేకరించేందుకు నిర్ణయించారు. చాలా మందిరైతులు తమ ఆమోదం తెలిచేస్తున్నారు. ప్రస్నతత పనులు జోరుగా సాగితే.. వారికి మరింత నమ్మకం ఏర్పడే అవకాశం ఉంటుంది.


# జీతాలు లేక ఇబ్బంది పడుతున్న 1962 పశు సంచార వైద్య సిబ్బంది




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్, 24 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**
మేడ్చల్ జిల్లా పరిధిలో పశు సంచారా వైద్య సేవలు అందిస్తున్న 1962 సిబ్బంది గత మూడు నెలలుగా జీతాలు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని మేడ్చల్ జిల్లా పశు సంచార వైద్య వాహన సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1962 ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు అని మేడ్చల్ జిల్లా 1962 సిబ్బంది తమ ఆవేదన వ్యక్తం చేశారు గవర్నమెంట్ గత మూడు నెలలుగా జీతాలు ఇవ్వకున్న కానీ మూగా జీవాలకు తాము వైద్య సేవలు అందిస్తున్నాము అని మేడ్చల్ జిల్లా 1962 సిబ్బంది తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1962 పశు సంచార వైద్య సేవల సిబ్బందికి జీతాలు మంజూరీ చేయాలనీ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.....

# కాకతీయ యూనివర్సిటీ అర్ధశాస్త్ర విభాగ పరిశోధకులు గుగులోత్ రాజునాయక్ కు డాక్టరేట్ ప్రధానం...




OFFICE OF THE CONTROLLER OF EXAMINATIONS
KAKATIYA UNIVERSITY
WARANGAL - 506 009 (TELANGANA)
(Accredited with A+ Grade by NAAC)

No. 52 /Ph.D./E1/KU/2025 Date: 20-06-2025

PRESS NOTE

Mr/Ms. **Gugulothu Rajunayak**, Research Scholar in **Economics**, Kakatiya University, Warangal, who has presented the thesis entitled **"IMPACT OF COMMERCIALISATION OF AGRICULTURE IN TELANGANA - A STUDY"** has been declared qualified for the Degree of **Doctor of Philosophy** (Ph.D) in **Economics** of Kakatiya University.

"By Order"

CONTROLLER OF EXAMINATIONS

Copy forwarded for information to:

1. The Registrar, Kakatiya University, Warangal.
2. The Secretary, University Grants Commission, New Delhi-110 002.
3. The Editor, University News, A.I.U., 16 Kotla Marg, New Delhi-110 002.
4. The Dean, Faculty of Social Sciences, KU, Warangal.
5. The Coordinating Officer, U.G.C. Unit, Kakatiya University, Warangal.
6. The Principal, University College, K.U.Wgl.
7. The Chairperson, Board of Studies in Economics, K.U., Wgl.
8. The Head, Department of Economics, KU, Wgl.
9. The E X A M I N E R.
10. **Prof. A. Vinayak Reddy (Retd.,)** (Supervisor), Department of Economics, KU,Wgl.
11. The Nodal Officer, Kakatiya University, Warangal.
12. The Member-in-Charge, University Library, Kakatiya University, Warangal.
13. The Deputy Registrar (Admn.), Kakatiya University, Warangal.
14. The Public Relations Officer, Kakatiya University, Warangal.
15. The Secretary to Vice-Chancellor, Kakatiya University, Warangal.
16. The Documentation Section (E5), Examination Branch, KU, Warangal.
17. The Person concerned (**Gugulothu Rajunayak** S/D/o. **Gugulothu Tharasingh**).

(4529)

***

హనుమకొండ జిల్లా జూన్ 24 నివాస్ న్యూస్ ప్రతినిధి:- కాకతీయ విశ్వవిద్యాలయం అర్ధశాస్త్ర విభాగానికి చెందిన పరిశోధకులు గుగులోత్ రాజునాయక్, తండ్రి: తారాసింగ్, గ్రామం: రామన్నగూడెం తండా, మండలం,: రేగొండ, జిల్లా: జయశంకర్ భూపాలపల్లి కాకతీయ విశ్వవిద్యాలయం అర్ధశాస్త్రం లో "ఇంపాక్ట్ అఫ్ కమర్షియలైజేషన్ ఆఫ్ అగ్రికల్చర్ – ఇన్ తెలంగాణ ఏ స్టడీ ఇన్..." అనే అంశంపై కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్. ఎ.వినాయక్ రెడ్డి పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు గాను కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్. కట్ల రాజేందర్ గుగులోత్ రాజునాయక్ కి డాక్టరేట్ ప్రకటించారు. అర్ధశాస్త్ర విభాగంలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో, వివిధ జాతీయ సదస్సులలో సుమారు 9 ఆర్టికల్స్, జర్నల్స్ ను సమర్పించారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ అర్ధశాస్త్ర విభాగం ప్రొఫెసర్, సురేష్ లాల్, డా.రమేష్ మరియు పరిశోధకులు, విద్యార్థి సంఘాల నాయకులు కాకతీయ యూనివర్సిటీలో గత 15 సంవత్సరాలుగా అటు తెలంగాణ ఉద్యమంలో ఇటు విద్యార్థి ఉద్యమంలో చాలా కీలకమైన పాత్ర పోషించి విద్యార్థి సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ పోరాటం చేసేటటువంటి నాయకుడని, అంతేకాకుండా విద్యార్థి ఉద్యమాలలో కీలకంగా పని చేసి రెండుసార్లు ఖమ్మం ,వరంగల్, నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలిచారన్నారు. మారుమూల తండాలో పుట్టి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కష్టపడి ఈరోజు అత్యున్నత చదువును పూర్తి చేసుకొని డాక్టరేట్ పొందడం చాలా గర్వకారణమని కాకతీయ యూనివర్సిటీ, విద్యార్థి , గిరిజన సంఘాలు శాలువా,బోకేలతో ఘనంగా సన్మానం చేశారు. డాక్టరేట్ పొందిన సందర్భంగా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు వెంకట్ నాయక్ ఎన్ఐటి పరిశోధకులు వినోద్ లోక్ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రమేష్ నాయక్, ఎల్బీ కళాశాల, పింగిలి కళాశాల ఉపాధ్యాయులు డా.సదానందం, డా. రామకృష్ణారెడ్డి, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు సుమన్ నాయక్, డా. వెంకటేశ్వర్లు,వెంకన్న నాయక్, లావుడియా రాజు నాయక్ జర్నలిస్ట్ రమేష్ నాయక్, సేవాలాల్ సేన మురళి నాయక్, అశోక్ నాయక్, ఆలోజి, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్లు, నాన్ టీచింగ్ ఉద్యోగులు, ప్రజాసంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపి అభినందించడం జరిగింది.

# మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం నారాయణపేట. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.




**నివాస్ న్యూస్ ప్రతిదిన**
నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.యువత మత్తు పదార్థాలకు బానిసై ఉజ్వలమైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. మంగళవారం మక్తల్ పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర సంక్షేమ పాఠశాలలో మత్తు పదార్థాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని, మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీఐ, ఎస్సై పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా.రైతులకు.. రైతు భరోసా సంబరాల పండుగ

## హర్షం వ్యక్తం చేసిన మక్తల్ మున్సిపల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా నియోజకవర్గ. మక్తల్ నియోజకవర్గం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా డబ్బులను గత సోమ వారం నుంచి అకౌంట్లలో జమ చేస్తోంది. ఇవాళ ఏకంగా 15 ఎకరాల వరకూ ఉన్న రైతులకు డబ్బు జమ చేసింది. అందువల్ల 15 ఎకరాలు ఉన్న రైతులకు.. ఎకరానికి 6వేల చొప్పున 9 రోజుల్లో మొత్తం రూ.9 వేల కోట్లు ను రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగింది, గత సోమవారం ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డిగారు ప్రారంభించినారు

సోమవారం. దేశవ్యాప్తంగా. తెలంగాణలో రుణమాఫీ

దేశంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రైతులకు రూ. 70 వేల కోట్లు రుణమాఫీ జరిగింది. తెలంగాణలో ఇప్పుడు 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద రూ. 21 వేల కోట్లు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చెల్లించింది. తొలకరికి ముందే రైతులకు పెట్టుబడి సాయం అందించిన తొలి ప్రభుత్వం గా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిలిచింది. ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిది, రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని మరోసారి చాటి చెప్పిన ఘనత రేవంతన్న సర్కార్ ది ఇంత గొప్ప కార్యక్రమానికి నాంది పలికి తెలంగాణ రైతాంగానికి రైతు భరోసా తో పాటు యావత్ కాంగ్రెస్ కుటుంబానికి నైతిక భరోసాను కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి,వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి,రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి పశుసంవర్ధక శాఖ మాత్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి కి రైతుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తూ అంబేద్కర్ చౌరస్తాలో బాణాసంచా కాలుస్తూ రైతులతో కలిసి రైతు సంబరాలు నిర్వహించడం జరిగింది.. మక్తల్ మున్సిపల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రైతులతో కలిసి పెద్ద ఎత్తున రైతు సంబరాలు నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు / కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనరు

# బోనాల ఉత్సవాన్ని విజయవంతం చేయాలి

-పట్టణ అధ్యక్షులు లకుడారం మాణిక్ ప్రభు

-మహిళా విభాగం నాయకురాలు విజయలక్ష్మి



**సంగారెడ్డి: జూన్ 24 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**
నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని హస్తా బల్ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో ఆషాడ మాసం పురస్కరించుకొని సన్నహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ అధ్యక్షులు లకుడారం మాణిక్ ప్రభు మాట్లాడుతూ.. ఆషాడ మాసం సందర్భంగా ప్రతి సంవత్సరం బోనాల పండుగ ఘనంగా జరుపుకుంటామని, వచ్చే నెల రెండవ మంగళవారం 8వ తేదీన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల జాతర ఏర్పాటు చేయాలని నిర్ణయించామని అన్నారు. ప్రతి ఒక్క నాయి బోనాల ఉత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మహిళా విభాగం నాయకురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ.. రాబోయే ఆషాడ మాసం బోనాల పండుగకు నాయి బ్రాహ్మణ సేవా సంఘం మహిళ విభాగం నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా మహిళల అందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, ఉపాధ్యక్షుడు రాంజోల్ ప్రభు, కార్యదర్శి మురహరి, సలహాదారుడు గోపాల్, యూత్ గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు, యూత్ ప్రెసిడెంట్ చరణ్, ప్రధాన కార్యదర్శి రాము, ఉపాధ్యక్షులు అనిల్, మహిళా విభాగం సభ్యులు నాగమణి, పార్వతమ్మ, కవిత, కావ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసిన నూతన మున్సిపల్ కమిషనర్లు



**పటాన్ చేరు: జూన్ 24 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**
ఇటీవల జరిగిన బదిలీలలో తెల్లాపూర్, గడ్డ పోతారం మున్సిపల్ కమిషనర్లుగా బదిలీపై వచ్చిన అజయ్ కుమార్ రెడ్డి, వెంకట రామయ్యలు మంగళవారం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపాలిటీల అభివృద్ధిలో కమిషనర్లది అత్యంత కీలక పాత్ర అని.. ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, బాల్ రెడ్డి, సోమిరెడ్డి, మేఘా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో శ్రీ స్వయంభు అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద అమ్మ పేరు మీద మొక్క నాటే కార్యక్రమం....






మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్, 24 నివాస్ న్యూస్ ప్రతినిధి: జూన్ 23 నుండి జూలై 6 వరకు శ్రీ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ నుండి జన్మదిన వరకు జరగబోయే కార్యక్రమాల్లో భాగంగా 24/6/2025 మంగళవారం ఈ రోజు ఉదయం 10:30 నిమిషాలకు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర మహిళా మోర్చా పిలుపుమేరకు మేడ్చల్ రూరల్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో నాగారం మున్సిపాలిటీ ఆర్ ఎల్ నగర్ శ్రీ స్వయంభు అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద అమ్మ పేరు మీద మొక్క నాటే కార్యక్రమం మరియు మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి స్టేట్ సెక్రెటరీ కొల్లి మాధవి జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనన్న నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి జిల్లా సెక్రటరీ శ్యాంసుందర శర్మ శ్రీనివాస్ గౌడ్ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సుజాత నాయక్ సంధ్యారెడ్డి సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి ,పోతంశెట్టి సురేందర్ , శ్రీనివాస్ ,జ్యోతి పాండే శైలజ ,విజయలక్ష్మి ,శారద మరియు మండల మహిళలు, మహిళ మోర్చా నాయకురాళ్ళు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగింది....

# రోడ్డు డ్రైనేజీ సమస్యలపై ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది....



హనుమకొండ జిల్లా జూన్ 24 నివాస్ న్యూస్ ప్రతినిధి:- మారుతి కాలనీ రోడ్ నెంబర్ 2 లో రోడ్డు డ్రైనేజీ సమస్యలపై ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది మారుతి కాలనీ రోడ్ నెంబర్ 2లో మురికి కాలువ నిర్మాణము విజయవంతంగా పూర్తి అయినందుకు గాను ,మన ప్రియతమ నాయకులు వర్ధన్నపేట శాసనసభ్యులు శ్రీ కె .ఆర్ నాగరాజు ని మర్యాదపూర్వకంగా కాలనీవాసులు ,56వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొంక హరిబాబు ఆధ్వర్యంలో కలిసి ప్రత్యేక అభినందనలు తెలపడం జరిగింది. ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ ప్రధాన కార్యదర్శి ఇంకనూ కాలనీ సమస్యల గురించి (మురికి కాలువలు, సిసి రోడ్లకు సంబంధించి) చర్చించి,వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. దానికి వారు స్పందించి మన కాలనీ మురికి కాలువలు మరియు రోడ్లను అతి త్వరలో సాంక్షన్ చేయించి, త్వరగా పూర్తయ్యేటట్టు చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ కార్యదర్శి ప్రధాన కార్యదర్శి ప్రచార కార్యదర్శి కాలనీవాసులు కె.ఆర్ నాగరాజు ఎమ్మెల్యే కు మన కాలనీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మారుతి కాలనీ అభివృద్ధి కమిటీ నాయకులు....

# సేవాలాల్ సేన రాష్ట్ర వ్యవస్థాపకులు భూక్యా సంజీవ్ నాయక్ జన్మదిన వేడుకలు




హనుమకొండ జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి:సేవాలాల్ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకొని హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హరిత కాకతీయ హెూటల్ లో తన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సేవలాల్ సేన హన్మకొండ జిల్లా అధ్యక్షులు భూక్య సిద్ధు నాయక్ (సమూలాల్ ) మాట్లాడుతూ ప్రజల కోసం పుట్టి ప్రజల పక్షాన నిరంతరం పోరాడి సమస్యలకు పరిష్కారం చూపే ఘనుడు జాతి గర్వించదగ్గ ఉత్తమ నాయకత్వం సమకాలిన నాయకులకు ఆదర్శం క్రమశిక్షణ కఠోర శ్రమ ముందుచూపు మార్గనిర్దేశం అన్నిటికి మించి మానవత్వానికి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం విజయం కోసం ఏనాడు అడ్డదారులు తొక్కనీ విక్రమార్కుడుఅపజయం వస్తుందేమోనని ఏనాడు భయపడనీ ధీరశాలి మార్పు కోసం నైతిక విలువలను వదలని ఏకలవ్యుడుఇతనే మార్పుకు చిహ్నం అద్భుతమైన నాయకత్వం జీవితాలను ప్రకాశవంతం చేశారు సమాజానికి ఇచ్చిన సేవ ఒక దీప స్తంభం ధైర్యం మీ త్యాగం మీ నిబద్ధత మీరు చేసే ప్రతి పని మాకు ప్రేరణమీ నాయకత్వం వెలుగు వంటిదిధైర్యం మీ ఆయుధంజ్ఞానం మీ శక్తిఆత్మవిశ్వాసంతో చెక్కుచెదరని మనోధైర్యంతో ఒడిదడుగులను ఒంటరిగానే ఎదుర్కొంటూ అశేష జనవాహిని హృదయాలనీ కొనియాడారు ఈ కార్యక్రమంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు వెంకట్ నాయక్ జిల్లా నాయకులు లావుడియా రాజు నాయక్ జిల్లా కార్యదర్శి అంగోత్ సుధాకర్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు భానోత్ గద్దర్ నాయక్ మహిళా అధ్యక్షురాలు అర్పిత నాయక్ మండల అధ్యక్షులు ప్రదీప్ నాయక్ అజ్మీరా వెంకట్ నాయక్ బానోత్ భాస్కర్ నాయక్ భానోత్ సునీల్ నాయక్ భానోత్ అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు...

# అమరచింత మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద రైతు భరోసా విజయోత్సవ సంబరాలు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. ఆత్మకూరు మండలం.తెలంగాణ ప్రజా ప్రభుత్వం మాట చెప్పిన ప్రకారం రైతు భరోసా నిధులు రాష్ట్రవ్యాప్తంగా రైతులందరికీ వారి వారి అకౌంట్లో రైతు భరోసా డబ్బులు జమచేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలైన శ్రీ మల్లికార్జున ఖర్గే కి, శ్రీమతి సోనియాగాంధీ కి, రాహుల్ గాంధీ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి ,మరియు మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు, పశుసంవర్ధక శాఖ,పాడిపరిశ్రమ అభివృధి శాఖ, మత్స్య శాఖ మరియు క్రీడలు,యువజన శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ అమరచింత మండల కేంద్రంలో టీపిసిసి కల్లు గీత సెల్ రాష్ట్ర చైర్మెన్ కేశం నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమరచింత మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి అమరచింతపటన అధ్యక్షులు ఎస్ఎం అరుణ్ కుమార్ , అమరచింద మండల కిసాన్సేల్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి , అమరచింత కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

# పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 24 పార్టీ, ప్రభుత్వం సమన్వయంతో ముందుకు వెళ్లాలి పార్టీ, ప్రభుత్వం జోడెద్దుల్లా పని చేయాలి బూత్, గ్రామ, మండల స్థాయిల్లో పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలిపార్టీ కష్టకాలంలో పని చేసినవారికి పదవులు ఇచ్చాం పని చేసిన నేతలకే పదవులు వస్తాయి నేను గ్రామాల్లోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాను పార్టీ నిర్మాణంపైన పీఏసీ దృష్టి సారించాలి సీఎం రేవంత్ రెడ్డి



# దొంగల ముఠా అరెస్ట్

-జల్సాలకు అలవాటు పడి ఉదయం జల్సాలు, రాత్రుల్లో దొంగతనాలు




**పటాన్ చెరు: జూన్ 24 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

పటాన్ చెరు లో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా ఒకే బైక్ పై వెళ్తున్న ముగ్గురిని పట్టుకుని విచారించగా అసలు విషయాలు బయటకు వచ్చాయి. డీఎస్పీ ప్రభాకర్ పటాన్ చెరు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. కంది జైలులో వడ్డె శివకుమార్, కె. మహేందర్ రెడ్డి, గణేష్ లకు పరిచయం ఏర్పడి బయటకు వచ్చాక ఇస్నాపూర్, చిట్కుల్ లో నివాసం ఉంటూ జల్సాలకు అలవాటుపడ్డారు. ఇస్నాపూర్, ముత్తంగి, ఇంద్రకరణ్, కేపీహెచ్ బి, బీదర్ జిల్లాలో వైన్స్ షాపుల ఎదుట పార్కింగ్ చేసిన బైక్ లను, ఇళ్ల తాళాలను పగలగొట్టి బంగారం, వెండి దొంగతనం చేసి అమ్ముకుంటూ జల్సాలకు పాల్పడుతున్నారన్నారు. వీరితో సహకరించిన నలుగురిని అరెస్ట్ చేయగా మహిపాల్ రెడ్డి పరారీలో ఉన్నారని తెలిపారు. వీరి వద్ద నుంచి రూ. 20 లక్షల విలువ చేసే 15 బైక్ లు, బంగారం, నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. శివకుమార్ మీద 57 కేసులుండగా మహేందర్ రెడ్డి మీద 25 కేసులు ఉన్నట్లు చెప్పారు. సీఐలు వినాయక్ రెడ్డి, రాజు, శివకుమార్, ఎస్ ఐ లను ఎస్పీ పంకజ్ అభినందించినట్లు చెప్పారు.

# మాగనూరు మండల కేంద్రంలో రైతులతో టెలికాం కాన్ఫరెన్స్ ముఖాముఖి.

## రైతు భరోసా నిధులు రాష్ట్రవ్యాప్తంగా విడుదల.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన మాగనూర్ మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు వివిధ పార్టీ నాయకులు మాగనూరు మండల కేంద్రంలో రైతు వేదిక దగ్గర ఏర్పాటు చేసిన రైతులతో టెలికాం కాన్ఫరెన్స్ ముఖాముఖి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏదైతే హామీలు ఇచ్చామొ ఆ హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ అదేవిధంగా "రైతు భరోసా" నిధులు రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేసి రైతు మన్నలను పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి 9.తొమ్మిది రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో రైతు భరోసా నగదును జమ చేసినం.. అంటే ఇప్పటివరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే దక్కిందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ అభినందనలు తెలియజేయడమైనది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేగారు , శ్రీమతి సోనియా గాంధీ లోక్ సభ పక్షనేత రాహుల్ గాంధీ , రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అదేవిధంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు పశుసంవర్ధక శాఖ మంత్రులు వాకిటి. శ్రీహరి కు. రాష్ట్ర మంత్రి వర్యులు అందరికీ,శాసనసభ సభ్యులకు ,శాసనమండలి సభ్యులకు మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన . రైతుల పక్షాన ప్రత్యేకమైన అభినందనలు ధన్యవాదాలు తెలియజేయడమైనది ఇట్టి కార్యక్రమంలో మాగనూరు మండల తాసిల్దార్ నాగలక్ష్మి మాగనూర్ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అశోక్ బాబు .అగ్రికల్చర్ ఆఫీసర్ సుదర్శన్ గౌడ్ మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ నరసింహారెడ్డి మాజీ సర్పంచ్ రాజు శివరాంరెడ్డి ముద్రాములు. శంకర్. నరసింహ. శేఖర్. పెగడ బండ. నరసింహారెడ్డి. జి.పురుషోత్తం రెడ్డి .బి.మురళీధర్ మరియు వివిధ గ్రామాల రైతులు మహిళలు పాల్గొన్నారు

# ఫోన్ ట్యాపింగ్ కేసులో దూకుడు పెంచిన సిట్ అధికారులు



**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 24**


సాక్షుల స్టేట్‌మెంట్లను రికార్డు చేయనున్న సిట్ ఇవాళ సిట్ ముందు హాజరుకానున్న ఎంపీ ఈటల రాజేందర్ హుజురాబాద్ ఉప ఎన్నిక సమయంలో ఈటల ఫోన్ ట్యాపింగ్ అంటూ ఆరోపణఇప్పటికే ఎస్ ఐ బి మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును పలుమార్లు ప్రశ్నించిన సిట్..

# ఫ్రెంచ్ పర్యాటకురాలిపై అత్యాచారం..!

ఉదయ్ పూర్ : ఫ్రాన్స్ దేశానికి చెందిన పర్యాటకురాలికి సిటీ చూపిస్తానంటూ ఓ ఉద్యోగి హోటల్‌కు తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడిన ఘటన మధ్యప్రదేశ్‌లోని ఉదయ్ పూర్ సిటీలో ఆదివారం చోటుచేసుకుంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఉదయ్ పూర్ పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫ్రాన్స్‌కు చెందిన యువతి ఓ ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ నిర్మిస్తున్న యాడ్ షూట్ కోసం భారత్‌కు వచ్చింది. ఏడాది వీసాపై గత నవంబర్ నుంచి ఆమె ఇక్కడ ఉంటోంది. ఈ క్రమంలో ఆదివారం రాత్రి భోజనం తర్వాత ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ఉద్యోగి సిద్ధార్థ్ ఉదయ్ పూర్ సిటీ చూపిస్తానని చెప్పి యువతిని తన హోటల్ గదికి తీసుకెళ్లాడు. ఆమెపై అక్కడ అత్యాచారానికి పాల్పడ్డాడు.

# అదనపు తరగతి గదులను ప్రారంభోత్సవం చేసిన పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు.

## స్వల్ప కాలములో భవనాన్ని పూర్తిచేసిన ఐటిడిఎ డి ఈ మధుకర్, ఏఈ ప్రసాద్ లను అభినందించిన ఎంఎల్ఏ




**నివాస్ న్యూస్ మణుగూరు**

జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల మణుగూరు నందు సిఎస్ ఆర్ నిధులతో మంజూరు అయినా అదనపు తరగతి గదులను ప్రారంభోత్సవము చేసిన పినపాక శాసన సభ్యులు పాయము వెంకటేశ్వర్లు. ఐటిడిఎ ఇంజనీరింగ్ ఆధ్వర్యములో స్వల్ప కాలములో భవనాన్ని పూర్తిచేసినందుకు డి ఈ మధుకర్ మరియు ఏఏఈ ప్రసాద్ లను అభినందించిన ఎంఎల్ఏ పాయం.అలాగే మరికొన్ని అదనపు తరగతి గదులకు అంచనా ఖరీదు తయారు చేయాలనీ ఆయన ఆదేశించారు.పినపాక నియోజక వర్గ పరిదిలో ప్రాథమిక విద్య కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి విద్యార్థుల భవిష్యత్తుకు పూలబాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో మణుగూరు మండల మున్సిపల్ కమీషనర్ తహసిల్దార్,ఎంపీడీవో, సర్కిల్ ఇన్స్పెక్టర్, మండల ఎంఇఓ మరియు పాఠశాల బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు 11 సంవత్సరాల పాలన సందర్భంగా సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి అధ్యక్షతన



**సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ జూన్ 24**

మహిళా మోర్చా ఆధ్వర్యంలో అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమం పటాన్ చేరు నియోజకవర్గం లోని రుద్రారం గ్రామం గణేష్ గడ్డ దేవాలయం ఆవరణలో మొక్కల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.సిఅంజి రెడ్డి , రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులు మాణిక్ రావు , రాజశేఖర్ రెడ్డి మహిళా మోర్చా మీనా గౌడ్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యక్షులు వివిధ మండలాల అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొనడం జరిగింది..

# 'లక్కీ డ్రా' పేరిట మోసం!




**నల్గొండ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 24**

నల్గొండ మిర్యాలగూడలో ఆర్కె ఎంటర్ ప్రైజెస్ లక్కీ డ్రా పేరిట ఘరానా మోసం.. 2600 మంది సభ్యుల నుండి కోట్ల రూపాయల వసూలు చేసి బోర్డు తిప్పేసిన కేటుగాళ్లు డ్రా పూర్తయి ఆరు నెలలు గడిచినా ప్రకటించిన బహుమతులు అందక బాధితులు,ఏజెంట్ల ఆందోళన. వన్ టౌన్ పోలీసులను ఆశ్రయించిన బాధితులు.. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు... నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం

# తెలంగాణకు తిరిగి ఐఏఎస్ ఆమ్రపాలి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 24**

ఏఐఎస్ అధికారిణి ఆమ్రపాలికి క్యాట్లో ఊరట.ఆమెను తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఉత్తర్వులు జారీ డీవోపీటీ ఉత్తర్వులతో 4 నెలల కిందట ఏపీకి వెళ్లిన ఆమె.. తనను తెలంగాణకే కేటాయించాలని క్యాట్లో పిటిషన్ వేయడంతో.. తాజాగా ఆమెకు అనుకూలంగా క్యాట్ ఉత్తర్వులు జారీ.

# సౌత్ సెంట్రల్ రైల్వే డిఆర్ఎం బర్తేష్ కుమార్ జైనీకి పలు సమస్యలపై వినతిపత్రం: రైల్వే బోర్డు మెంబర్ వై.శ్రీనివాసరెడ్డి

**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

సికింద్రాబాద్ రైల్వే సంచలన భవన్ లో మంగళ వారం సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్ డి. ఆర్. యు. సి. సి .అధికారిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ డి ఆర్ యు సి మెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కొత్తగూడెం ప్రాంత రైల్వే ప్రజా సమస్యలను పరిష్కరించాలని కరోనాలో రద్దయిన రైళ్లను అన్నింటిని పునరుద్ధరణ చేయాలని,కాకతీయ రైలును మణుగూరు వరకు పొడిగించినడపాలని, బెల్గావ్ ఎక్స్ప్రెస్ ను తిరిగి పునరుద్ధరణ చేయాలని, డోర్నకల్ టు కొత్తగూడెం వరకు జరుగుతున్న డబ్లింగ్ పనులను తక్షణమే పూర్తి చేసి కారేపల్లిలో మరియు కొత్తగూడెంలో అదనంగా రైల్వే ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మణుగూరు నుండి కొత్తగూడెం మీదుగా పుణ్యక్షేత్రాలైన తిరుపతికి షిరిడి కి ప్రత్యేక రైలు నడపాలని,సింగరేణి మరియు కాకతీయ రైళ్లను పాత పద్ధతిలో అదనంగా భోగీలు ఏర్పాటు చేసి స్లీపర్ కోచ్ తో పాటు ఏసీ బోగీలు కూడా ఏర్పాటు చేసి ప్రయాణికులకు అసౌకర్యం లేకుండా సౌకర్యాలు కల్పించాలని కోరారు. భద్రాచలం రోడ్ నుండి కొవ్వూరు వరకు రైల్వే లైన్ ఏర్పాటు పనులు త్వరగా పూర్తి చేసి కొత్తగూడెం కేంద్రంగా రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలని,అమృత భారత్ కింద నిర్మిస్తున్న కొత్తగూడెం రైల్వే స్టేషన్ తో పాటు ఖమ్మం మధిర రైల్వే స్టేషన్ త్వరగా పూర్తిచేసి ప్రజలకు ప్రయాణికులకు అన్ని విధాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరుతూ..సౌత్ సెంట్రల్ రైల్వే




డివిజనల్ మేనేజర్ బర్తేష్ కుమార్ జైనీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైల్వే అధికారులు మాట్లాడుతూ త్వరలోనే మణుగూరు టు కొత్తగూడెం మీదుగా తిరుపతికి షిరిడీకి ప్రత్యేక రైలు ఏర్పాటు చేస్తామని,రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేపిస్తామని రైల్వే సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్ ఏడిఆర్ఎం డాక్టర్ ఆర్.గోపాలకృష్ణన్,సీనియర్ డిసిఎం సిపాలి కుమార్, సీనియర్ డివోఎం డాక్టర్ ఎ సురేష్ రెడ్డి,డీసీఎం బి.చరణ్ నాయక్,మరియు గూడ్స్ డీసీఎం విశాల్ అర్జున్, తదితర అధికారులతో పాటు డి ఆర్ యు సి సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు బానిసలు కాకూడదు : సీఐ రవీందర్ రెడ్డి పిలుపు







**బొల్లారం: జూన్ 24 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

మాదక ద్రవ్యాలకు ఎవరూ బానిసలు కాకూడదని ఐడిఎ బొల్లారం సిఐ రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జూన్ 26ను పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవాలో భాగంగా బొల్లారంలోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో ఐడిఎ బొల్లారం సీఐ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వాడకంవల్ల కలిగే దుష్పలితాల గురించి సీఐ రవీందర్ రెడ్డి అవగహనా కల్పించారు. విద్యార్థి దశనుండే మత్తు పదార్థాల వినియోగం, వాటి దుష్పలితాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతియొక్కరి పై ఉందన్నారు. ప్రతి పౌరుడు తన బాధ్యతగా డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని సూచించారు. ఎక్కడైనా ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం మరియు సంగారెడ్డి జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు బొల్లారం సీఐ రవీందర్ రెడ్డి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలకు బానిసను కామని,మాదక ద్రవ్యాలకు బానిసలూ కాకుండా భాద్యతగల పౌరులుగా ఉంటామని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. మొక్కలు నాటిన సీఐ రవీందర్ రెడ్డి మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల భాగంగా శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో ఏర్పాటు చెసిన ప్రతిజ్ఞ కార్యక్రమం సందర్భంగా పాఠశాల ఆవరణలో పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థులతో కలిసి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి మొక్కలు నాటారు. పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి భాద్యత అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో బొల్లారం సబ్ ఇన్స్పెక్టర్ దశరథ, కిష్ట రెడ్డి,శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల కరెస్పాండంట్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి,పోలీస్ సిబ్బంది , విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్‌మెంట్లు ఇస్తున్న అందరూ ట్యాపింగ్ బాధితులే!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 24**

తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపులు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటి వరకూ ఆధారాలు సేకరించిన పోలీసులు ఇప్పుడు బాధితుల స్టేట్‌మెంట్లు రికార్డు చేస్తున్నారు. నేరుగా ట్యాపింగ్ చేసినట్లుగా ఆధారాలు లేకపోయినా.. సర్వీస్ ప్రొవైడర్లకు మావోయిస్టు సానుభూతిపరుల పేరుతో నెంబర్లు ఇచ్చి చేసిన ట్యాపింగ్ ఆధారాలు బయటపడటంతో పోలీసులు దూకుడు చూపిస్తున్నారు. ప్రణీత్ రావు మొత్తం ట్యాపింగ్ వ్యవహారాల గుట్టు విప్పుతున్నట్లుగా చెబుతున్నారు. ఈ క్రమంలో ఫోన్లు ట్యాప్ అయిన నెంబర్లకు చెందిన వారిని పోలీసులు పిలిచించి ప్రశ్నిస్తున్నారు. వారి వద్ద నుంచి స్టేట్ మెంట్లు తీసుకుంటున్నారు. బండి సంజయ్, ఈటల రాజేందర్, రఘునందన్ రావుతో పాటు చాలా మంది నేతల్ని పిలుస్తున్నారు. అలాగే ఇతర నేతలకు సన్నిహితంగా ఉన్న వారి నెంబర్లు ట్యాపింగ్ జాబితాలో ఉంటే వారినీ పిలుస్తున్నారు. ఇందులో ఏపీకి చెందిన వారి పేర్లు ఉంటాయా.. వారిని పిలుస్తారా లేదా అన్నది తేలాల్సి ఉంది. వైఎస్ షర్మిల ఇప్పటికే తాను



స్టేట్ మెంట్ ఇస్తానని ప్రకటించారు. ఈటల రాజేందర్ ట్యాపింగ్ నిజమని తన వద్ద ఉన్న సాక్ష్యాలు ఇచ్చారు. కఠిన చర్యుల తీసుకోవాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశంలో పోలీసులు తదుపరి తీసుకోబోయే చర్యలపై ఉత్కంఠ నెలకొంది. ఈ కేసు వ్యవహారంలో సంచలన విషయాలు బయట పెట్టి.. అరెస్టు చేసే అవకాశాలు ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది.

# ఐదుసార్లు తప్పించుకొని ఆరోసారి బలైన సర్వేయర్

**గద్వాల జిల్లా నివాస్ న్యూస్ జూన్ 24**

గద్వాల సర్వేయర్ హత్య కేసులో బయటపడుతున్న సంచలన విషయాలు భర్త బైక్ కి జీపీఎస్ ట్రాకర్ అమర్చి, సుపారీ గ్యాంగుకు లొకేషన్ తెలియజేసిన భార్య జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ప్రియుడి కోసం భర్త తేజేశ్వర్ ను హతమార్చిన ఘటనలో దర్యాప్తు చేస్తూ సంచలన విషయాలు బయటపెట్టిన పోలీసులు వివాహితుడైన బ్యాంకు మేనేజర్ కు పిల్లలు లేకపోవడంతో ఐశ్వర్యను ఇంటికి తీసుకెళ్లి మనకు పిల్లలు లేరు కదా ఐశ్వర్యను పెళ్లి చేసుకుంటానని తన భార్యకు చెప్పిన బ్యాంకు మేనేజర్, నిరాకరించిన భార్య ఇదే సమయంలో ఐశ్వర్య తేజేశ్వర్ ల నిశ్చితార్థం కూడా రద్దవడంతో, ఫోన్ లో ఇద్దరితో ప్రేమాయణం నడిపించిన ఐశ్వర్య ఐశ్వర్య మాయ మాటలు నమ్మి తన ఇంట్లో వాళ్లని ఎదురించి ఐశ్వర్యతో పెళ్లికి సిద్ధమైన తేజేశ్వర్ తేజేశ్వర్ తో పెళ్లైనప్పటికీ బ్యాంకు మేనేజర్ తో సంబంధం కొనసాగిస్తూ, ఎలాగైనా తేజేశ్వర్ అడ్డు తొలగించుకొని నీ దగ్గరకి వచ్చేస్తానని బ్యాంకు మేనేజర్ కు తెలిపిన ఐశ్వర్య దీంతో కొంతమందికి రూ.75 వేలు సుపారీ ఇచ్చి తేజేశ్వర్ హత్యకు పథకం వేసిన బ్యాంకు మేనేజర్ తేజేశ్వర్ బండికి జీపీఎస్ ట్రాకర్ అమర్చి, అతని లొకేషన్ ను సుపారీ గ్యాంగుకు అందించిన ఐశ్వర్య ఐదుసార్లు హత్యాప్రయత్నం నుండి తప్పించుకొని, ఆరోసారి హంతకులకు చిక్కిన తేజేశ్వర్ ప్రైవేటు సర్వేయర్ అవ్వడంతో సర్వే చేయాలని, తేజేశ్వర్ ను కారులో ఎక్కించుకొని తీసుకెళ్లిన హంతకులు



ముందు సీటులో కూర్చున్న తేజేశ్వర్ ను కత్తితో గొంతుకోసి చంపి, మృతదేహాన్ని తాళ్లతో బంధించి, కవర్లో కట్టి, పాణ్యం సమీపంలో గాలేరి నగర కాల్వ వద్ద పడేసిన హంతకులు

తేజేశ్వర్ హత్య కేసులో ప్రధాన నిందితుడైన బ్యాంకు మేనేజర్ తిరుమలరావుతో సహా, ఐశ్వర్య, ఆమె తల్లి సుజాత, హత్య చేసిన మనోజ్, సహకరించిన ఇద్దరు, క్యాబ్ డ్రైవర్ మరియు మధ్యవర్తిత్వం చేసిన ఒక వ్యక్తితో కలిపి 8 మందిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్న పోలీసులు

# మంగపేట మండలం లో అంబరాన్నంటిన రైతు భరోసా సంబరాలు





మంగపేట మండలం నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 24

రైతన్న ను రాజును చేయడమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయం. కాంగ్రెస్ రాష్ట్ర ప్రజా ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపి హార్షం వ్యక్తం చేసిన మండల రైతన్నలు రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న సూచనల మేరకు, ఈరోజు మంగపేట మండల కేంద్రం లోని వైస్సార్ విగ్రహం వద్ద కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు భరోసా పథకం నుండి ఖరీఫ్ సాగు కు పెట్టుబడి సాయం క్రింద నేరుగా రైతుల అకౌంట్ కు డబ్బులు జమ అయినా సందర్భంగా నిర్వహిస్తున్న సంబరాల కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి హాజరై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంతన్న కి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి,వ్యవసాయ శాఖ మంత్రితుమ్మల నాగేశ్వరావు , రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి / స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క కి, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ / రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్ల చిత్ర పఠలకు పాలాభిషేకం చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కోటి ముప్పై తొమ్మిది ఎకరాలకు సకాలంలో ఖరీఫ్ పంట కు పెట్టుబడి సాయం క్రింద ప్రతి ఎకరాకు 6 వేల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేశారు రైతు భరోసా నిధులు అందించినందుకు గాను మండలం లోని రైతన్న లతో పాటుగా రైతు భరోసా సంబరాలను మండల కేంద్రం లో టపాకులు కాల్చి ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నలా పార్టీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు క్వింటా కు 500 రూపాయలు బోనస్, ఉచిత కరెంట్, ఇలా అన్నదాత లకు కావాల్సిన పథకాలను అమలు చేస్తున్నా ప్రజా ప్రభుత్వనికి కృతజ్ఞతలు అని రైతన్నలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మంగపేట మండలం లోని రాష్ట్ర ,జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ కమిటీ అధ్యక్షుల తో పాటుగా పార్టీ అనుబంధ సంఘాల నాయకులు రైతులు పాల్గొన్నారు

# వేళ్లన్నీ ప్రభాకర్రావు వైపే



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 24

ఎస్ఐబీ మాజీ ఓఎస్డ్ ప్రభాకర్రావు అమెరికా నుంచి తిరిగి రావడంతో ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసు ఓ కొలిక్కి వస్తుందని అంతా భావించారు. కానీ, ఆయన విచారణలో మరిన్ని విస్తుపోయే విషయాలు బయటపడుతూ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. ప్రభాకర్రావు తమను తప్పుదోవ పట్టించినట్లు ఆయన పైఅధికారులు, రివ్యూ కమిటీ సభ్యులు వెల్లడించినట్లు తెలుస్తోంది.

# కాల్పుల విరమణ మొదలైంది ఇరాన్ అధికారిక ప్రకటన



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 24

ఇజ్రాయెల్తో కాల్పుల విరమణ ఒప్పందం మొదలైనట్లు ప్రకటించిన ఇరాన్ థాంక్యూ ట్రంప్ కాల్పుల విరమణను అంగీకరిస్తున్నాం నెతన్యాహు కీలక ప్రకటనలి ఇరాన్తో కాల్పుల విరమణను తాము అంగీకరిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించిన ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు


# లంచం పట్టుబడ్డ పంచాయితీ కార్యదర్శి




నిర్మల్ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 24

నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలంలోని గోడిసెరాల గ్రామపంచాయతీలో ఏసీబీ దాడులు ?12,000/- వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి శివకృష్ణ

# పాకెట్ పాలు పగిలినాయని పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కిన బాధితులు



To

The Station House Officer,
Kukatpally Police Station,
Hyderabad.

Subject: Complaint regarding sale of spoiled milk – Request for necessary Action.

Respected Sir,

I am the owner of Flat No. 2415-T2, Marina Skies. On 22-06-25, I purchased two packets of Heritage Toned Milk from Ratnadeep Super Market located within Marina Skies and paid the amount via PhonePe. One packet was opened yesterday and found to be in good condition. However, today, when my wife opened the second packet to prepare tea, she noticed a foul smell. She then poured the milk into two small bowls and boiled it, but in both cases, the milk was found to be spoiled.It appears to be a case of negligence either at the supermarket or during distribution. Had we used the milk without noticing the smell, it could have posed a serious health risk to my family. This amounts to a rash and negligent act on the part of those responsible, including the supermarket staff and their suppliers.

The spoiled milk and packaging have been preserved at our residence. I request you to kindly seize the material and take appropriate criminal action against the store manager, the concerned personnel at the distribution point, and anyone else responsible from the management of Ratnadeep Super Market.

I seek urgent action in the interest of public health and justice.

Thanking you,

Yours sincerely,
(E Ramulu)
(9676799956)

Received On 23/06/2025 at 1130hrs
As per the Contents of the above petition a Case is registered in Cr.No. 125, 274, 275 BNS and the investigation Entrusted to SI PS Thukaram.
SHO Kukatpally



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 24

అరదుగా వచ్చే కేసులలో ఇదొకటిగా నిలిచింది పాలు పగిలాయని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కూకట్పల్లి పోలీసులు. నిన్న జరిగిన సంఘటన, కుకట్పల్లి పిఎస్ పరిధిలోని రత్నదీప్ సూపర్ మార్కెట్లో హెరిటేజ్ పాలను కొనుగోలు చేసి ఇంటికి తెచ్చి కాచిన మొదటి ప్యాకెట్ బాగానే ఉంది మరో ప్యాకెట్ ఉదయం కాచేసరికి పగిలిపోయాయి అసలు ఏంటి అని ప్రశ్నించగా… 'మేము ఏమి చేస్తాం?' అంటూ దుకాణదారుడు జవాబుకు దీటుగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితులు స్పందించిన పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఇదిలా ఉండగా కేవలం ఒక సంస్థ నుండి వచ్చే పాలే కాకుండా ఈ మధ్యకాలంలో పలు సంస్థల పాలు పగులుతున్నాయి. వాసన వస్తున్నాయని వినికిడి కూడా ఎక్కువగా ఉంది, వీటిపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టి తగు చర్యలు తీసుకోవాలని ఎంతోమంది కస్టమర్లు కోరుకుంటున్నారు.

# ప్రియుడితో కలిసి కన్నతల్లిని హత్య చేసిన 10వ తరగతి కూతురు




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 24

మేడ్చల్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం ఎన్ ఎల్ బి. నగర్లో నివాసముండే తల్లి అంజలి(39)ని తన ప్రియుడితో కలిసి గొంతు పిసికి, తలపై రాడ్ లతో కొట్టి హత్య చేసిన కూతురు(16) ప్రేమ వ్యవహారంలో కూతుర్ని మందలించిందన్న కోపంతో తన ప్రియుడు పగిల్ల శివ(19), అతని తమ్ముడు పగిల్ల యశ్వంత్(18)తో కలిసి హత్య చేసిన కన్న కూతురు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న జీడిమెట్ల పోలీసులు.

# "నిరుద్యోగుల కంట కన్నీరు..!

## బీసీలకు న్యాయం జరిగేది ఎప్పుడో..?
## తీన్మార్ మల్లన్నతో సమావేశమైన ముంజల బిక్షపతి గౌడ్
## ఉద్యోగాలపై, స్థానిక ఎన్నికలపై కీలక డిమాండ్లు

హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 24:

తెలంగాణలో పెరిగిపోతున్న నిరుద్యోగిత సమస్యలపై, బీసీలకు న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలమవుతుండటంపై ఆవేదన వ్యక్తం చేస్తూ, బీసీ ఉద్యమ నాయకుడు ముంజల బిక్షపతి గౌడ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిశారు. క్యూ న్యూస్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సమస్యగా మారిన జాబ్ క్యాలెండర్ జారీ లోపం, నిరుద్యోగుల ఆత్మహత్యలు, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వంటి అంశాలపై చర్చించబడింది.

ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ,

"ఇప్పటి వరకు జాబ్ క్యాలెండర్ ప్రకటించని ప్రభుత్వం నిరుద్యోగులపై చిన్నచూపు చూపుతోంది. రోజురోజుకీ నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరుగుతున్నా స్పందించకపోవడం బాధాకరం," అని అన్నారు.

అంతేకాకుండా, బీసీలకు 42% రిజర్వేషన్లను స్థానిక ఎన్నికల్లో అమలు చేయాలని, కామారెడ్డి డిక్లరేషన్ను వెంటనే అమలు చేయాలని, హైకోర్టు ఆదేశాల్ని ఖాతర్ చేయని విధానం అన్యాయమని ఆయన ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రశ్నించారు.

అలాగే గ్రామ పరిపాలనపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ %–

"సర్పంచ్లు లేని గ్రామాల్లో అధికారులపై, పార్టీ నాయకుల పెత్తనం పెరిగిపోతోంది. గ్రామ పరిపాలన అస్తవ్యస్తంగా మారింది," అన్నారు.

స్థానిక ఎన్నికలు ఆలస్యం చేస్తున్న కారణంగా, ప్రజాస్వామ్యం ఉల్లంఘనకు గురవుతోందని ఆరోపించారు.

"ప్రజల్లో ఆగ్రహం ఉన్న నేపథ్యంలో స్థానిక ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతుంది. అందుకే ప్రభుత్వం భయంతో వాటిని ఆలస్యం చేస్తోంది," అన్నారు. తదుపరి నియోజకవర్గాల పునర్విభజనలో ములుగు నియోజకవర్గాన్ని జనరల్ స్థానం చేయాలని, ఎట్టూరునాగారం నియోజకవర్గంగా ఏర్పరచాలని డిమాండ్ చేశారు.




అఖిలపక్ష జేఏసీ ఏర్పాటు పై స్పష్టత:

"త్వరలో ములుగు జిల్లా కేంద్రంలో అఖిలపక్ష జేఏసీని ఏర్పాటు చేస్తాం. అన్ని పార్టీలను కలుపుకొని ములుగు ప్రజల హక్కుల కోసం ఉద్యమిస్తాం," అని ముంజల బిక్షపతి గౌడ్ తెలిపారు. ఈ కథనాన్ని యువత, బీసీ వర్గాలు, ప్రజాస్వామ్యవాదులు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చైతన్యవంతమైన, సమస్యలపై నేరుగా మాట్లాడే విధానం ద్వారా మీరు కోరిన విధంగా ఇది సమగ్రంగా రూపొందించబడింది.

# జయభేరి - జీవితం ఓ జయగానం"

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 24



అవును…
ఆయన జీవితం ఒక సినిమాకథ కాదు…
కథలకే శిరోమణిగా నిలిచిన జయసాక్షి!
తనం గలవాడే దానం చేస్తాడు అంటారు
కానీ
తన సుఖానికి తలవంచని వాడు
తన నాటకానికి తెర వేసి
ఇతరుల జీవితాలకు వెలుగు వేసిన వాడు
మాగంటి మురలీమోహన్!
విజ్ఞానానికి దారులు తీసిన వాడు
వారాలబ్బాయిలుగా మారే బాలకులను
విద్యాబీజంతో జయచైతన్య పరచిన వాడు!
సినిమాల్లో స్టార్ అయినా,
జీవితంలో సింపుల్ పాఠశాల గురువు
వివాదాలకు దూరంగా
వినయం దాటి వినూత్నత చేరిన మాన్యుడు!
"భూమి మీద పాదముంచి,
ఆకాశాన్నే కలలుగాను!"
అని వ్యాపారంలో నడిపినాడు విజ్ఞాన నౌకను
పరుల కన్నుల్లో వెలుగు అయ్యాడు
పిల్లల హృదయాల్లో 'తండ్రి తీర్పు' అయ్యాడు!
ఎనభై ఆరు
కానీ ఎనలేని ఉత్సాహం
వృద్ధాప్యం దాకలేని తీగపూల నవ్వు
గడిచిన దశాబ్దాల్లో కూడా
గడపకూడని లక్ష్యం ఏదీ లేదు ఈ మోహనుడికి!
"జగమేమాయా" అంటూ అరంగేట్రించిన సినీప్రస్థానం,
"అమరదీపం – ఆమెకథ – కల్యాణి"
ఇలా ఒక్కొక్క సినిమాతో
స్మృతుల మౌన వేదికలపై జయభేరి మోగించాడు!
సేవే ధ్యేయం
సంపదయే సాధన కాదు
రాజకీయాలలో గూడా అడుగు పెట్టి
అర్థం కాని అరణ్యంలో ఆశలు తుడిచినాడు
"ఇది నప్పని రంగం" అని
"నచ్చిన రంగమే జీవితం" అని
నటనకు నివాళి, సేవకు నివాసం అయ్యాడు!
ఇప్పుడు
వేళ కుదిరిన వీరుడు
స్వేచ్ఛావిహంగం లా చక్కర్లు కొడుతున్నాడు
అతని అంతరంగం
తెల్లనెత్తిన ముత్యాల్లా…
వేలమంది హృదయాల్లో
తెరపైనో…తెర వెనకో…
జ్వలిస్తూ ఉంటుంది!

# తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అధ్యక్షతన కమాండ్ కంట్రోల్ సెంటర్లో కేబినెట్ సమావేశం జరిగింది.

హైదరాబాద్ నివాస్ న్యూస్

జూన్ 24 ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రి మండలితో సీఎం రేవంత్రెడ్డి చర్చించారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బనకచర్లపై చర్చ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్ట్పై పీసీ ఘోష్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై కేబినెట్లో సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్కి గత కేసీఆర్ ప్రభుత్వంలో మంత్రివర్గ ఆమోదం ఉందా లేదా అనే అంశంతో పాటు పూర్తి వివరాలను ఈ నెల 30వ తేదీలోగా కమిషన్కి అందివ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పీసీ ఘోష్ కమిషన్కు మినిట్స్తో కూడిన పూర్తి నివేదిక ఇవ్వాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే స్పోర్ట్స్ పాలసీని




కేబినెట్ ఆమోదించింది. రేపు(మంగళవారం) తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా విజయోత్సవ సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 9 లక్షల ఫిర్యాదులను స్పెషల్ డ్రైవ్ ద్వారా క్లియర్ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కాగా, మంత్రివర్గ సమావేశానికి కొత్తగా బాధ్యతలు చేపట్టిన మంత్రులు వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు.

# బ్లాక్ కమాండో అయినా మినహాయింపు నివ్వలేం : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : నివాస్ న్యూస్ ప్రతినిధి భార్యను హత్య చేసిన బ్లాక్ క్యాట్ కమండోకు ఉపశమనం కల్పించేందుకు సుప్రీంకోర్టు మంగళవారం నిరాకరించింది. పాక్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్లో తాను భాగమని కమాండో కోర్టుకు తెలిపారు. 'అయినప్పటికీ మీకు మినహాయింపు ఇవ్వలేము' అని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశంలోని ఉన్నత ఉగ్రవాద నిరోధక దళమైన నేషనల్ సెక్యూరిటీ గార్డ్ సభ్యులను బ్లాక్ క్యాట్ కమాండోగా వ్యవహరిస్తారు.పోలీసుల ఎదుట లొంగిపోకుడా మినహాయింపు కోరుతూ కమాండో దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్పై నేడు ధర్మాసనం విచారణ చేపట్టింది. తాను ఆపరేషన్ సిందూర్లో భాగస్వామినని, బ్లాక్ క్యాట్ కమాండోనని పేర్కొన్నారు. అది మీకు రక్షణ కల్పించదని, మీరు బ్లాక్ క్యాట్ కమాండో అయితే ఇంటిలో పాల్పడిన దారుణాల నుండి మినహాయింపు ఇవ్వలేమని జస్టిస్ ఉజ్వల్ భుయాన్ పేర్కొన్నారు. కమాండో తన భార్యను గొంతు కోసి హత్య చేసిన భయంకరమైన ప్రవర్తనను గుర్తించామని జస్టిస్ ఉజ్వల్ భుయాన్ పేర్కొన్నారు. కమాండోకు ఉపశమనం కల్పించేందుకు హైకోర్టు కూడా నిరాకరించిందని జస్టిస్ వినోద్ చంద్రన్ పేర్కొన్నారు.

# మృతురాలు చాకలి ఐలమ్మ మనవరాలు

## జీడిమెట్ల మహిళ హత్య కేసులో సంచలన విషయాలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 24 . 8 నెలల క్రితమే నల్గొండకు చెందిన శివ అనే యువకుడితో బాలికకు పరిచయం పదో తరగతికే ప్రేమ ఏంటని మందలించిన తల్లి అంజలి వారం క్రితం శివతో వెళ్లిపోయిన బాలిక మూడు రోజుల క్రితమే ఇంటికి తిరిగి వచ్చిన బాలిక తల్లి అడ్డు తొలగించుకునేందుకు ప్రియుడితో కలిసి హత్యకు స్కెచ్ నిన్న సాయంత్రం నల్గొండ నుంచి వచ్చిన ప్రియుడు శివ ఇంట్లో అంజలి పూజ చేస్తుండగా వెనుక నుంచి దాడి చేసి బెడ్‌షీట్‌తో అంజలి ముఖాన్ని కప్పిన శివ సుత్తితో తల్లి తలపై కొట్టిన కూతురు కత్తితో పీక కోసిన శివ తమ్ముడు యశ్వంత్ తల్లి అంజలి చాకలి ఐలమ్మ మునిమనవరాలు


# మా అక్కనే కదా అని నమ్మి వెళ్తేమాఅమ్మను చంపేసింది జీడిమెట్ల మహిళ హత్య



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 24**

కేసులో సంచలన విషయాలు బయటపెట్టిన నిందితురాలు చెల్లెలు మా అక్క నాకు మాయ మాటలు చెప్పి ఇంటినుండి పంపించింది తిరిగి ఇంటికి వచ్చేసరికి మా అమ్మ రక్తపు మడుగులో పడి కొట్టుకుంటుంది మా అక్కనే శివ అనే అబ్బాయితో అమ్మను కొట్టించింది అమ్మ ప్రాణాలతో ఉందని తెలిసి, శివను మళ్లీ రమ్మని చెప్పింది, దీంతో అతను మళ్లీ వచ్చి మా అమ్మ మెడను చున్నీతో బిగించి చంపేశారు నన్ను బయటకు వెళ్లనివ్వలేదు, పోలీసులకు ఫోన్ చేయనివ్వలేదు, పథకం ప్రకారమే మా అక్క మా అమ్మను చంపేసింది మా అక్కకి శివ అనే అబ్బాయి ఇన్‌స్టాగ్రామ్ 8 నెలల ముందు పరిచయమయ్యాడు,అతన డీజే నడిపేవాడని,అతని ఫోన్ నెంబర్ కూడా శివ డీజే అని సేవ్ చేసుకుంది, అతనితో కలిసే ఇదంతా చేసింది నిందితురాలి చెల్లి


# సోషల్ మీడియా అకౌంట్లు చెక్ చేసిన తర్వాతే అమెరికా వీసా




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 24**

ప్రైవేట్"లో ఉన్న సోషల్ మీడియా అకౌంట్లు "పబ్లిక్"గా మార్చాలని, ఆ అకౌంట్లు పర్యవేక్షించిన తరువాతనే వీసా జారీ చేస్తామని ప్రకటించిన అమెరికా రాయబార కార్యాలయం తమ దేశ భద్రత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్టు, ఈ ప్రక్రియ వెంటనే అమలులోకి రానున్నట్టు ప్రకటించిన భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం అమెరికా వీసాకు దరఖాస్తు చేసుకునే ప్రతి ఒక్కరు తమ సోషల్ మీడియా అకౌంట్లను "పబ్లిక్" గా మార్చాలని పేర్కొన్న అమెరికా రాయబార కార్యాలయం

# రైలులో భారీ దోపిడీ.. పక్కా ప్లాన్ గా



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 24**

ముంబయి నుంచి చెన్నైకి వెళ్లే చెంగల్పట్టు ఎక్స్‌ప్రెస్‌లో భారీ దోపిడీ జరిగింది. అనంతపురం జిల్లా కోమలి రైల్వే స్టేషన్ సమీపంలో సిగ్నల్ కేబుల్ కత్తిరించిన దుండగులు బోగీలోకి చొరబడ్డారు. ప్రయాణికులను బెదిరించి డబ్బులు, బంగారు ఆభరణాలు దోచుకున్నారు. ఘటనపై బాధితులు రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# డి ఆర్ డి ఓలో జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 24**

దేశానికి సేవ చేయాలని, సాంకేతికత ద్వారా ప్రపంచానికి తోడ్పడాలని కలలు కనే యువతకు గుడ్ న్యూస్. గ్వాలియర్‌లోని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డి ఆర్ డి ఓ ), డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (DRDE) కింద పనిచేస్తున్న ప్రతిష్ఠాత్మక సంస్థ జూనియర్ రీసెర్చ్ ఫెలో (JRF) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నియామకం పూర్తిగా ఇంటర్వ్యూ ద్వారా జరుగుతుంది. స్టైపెండ్ నెలకు ఏకంగా రూ. 37,000. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు డీఆర్‌డీవో అధికారిక వెబ్ సైట్ drdo.gov.in ని సందర్శించి వెంటనే దరఖాస్తు చేసుకోండి. మరిన్ని వివరాల కోసం..

అర్హత:

ఈ పోస్ట్ కోసం అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో ఫస్ట్ క్లాస్ M.Sc డిగ్రీ కలిగి ఉండాలి. దీనితో పాటు అభ్యర్థి CSIR-UGC NET JRFNET పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి.

వయోపరిమితి:

గరిష్ఠంగా 28 సంవత్సరాలు. ఓబీసీలకు 3 సంవత్సరాలు, ఎస్సీ, ఎస్టీలకు 5 సంవత్సరాలు వయోపరిమితిలో సడలింపు ఇస్తారు.

స్టైఫండ్: నెలకు రూ. 37,000

ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు

అధికారిక వెబ్‌సైట్ drdo.gov.in ని సందర్శించండి.


# అర్ధరాత్రి ఎంజీఎం ఆసుపత్రిలో హైడ్రామా వరంగల్ ఎంజీఎంలో రోగి, సిబ్బంది, అటెండర్ మధ్య వసూళ్ల వార్!




**వరంగల్, నివాస్ న్యూస్ జూన్ 24**

పేషెంట్ వద్ద అటెండర్ డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు పేషెంట్ కేర్ మరియు అటెండర్ విభాగం మధ్యలో రాజుకున్న వివాదం వాగ్వాదం పెరిగి బూతులు తిట్టుకుంటూ సిబ్బంది పై చేయి చేసుకున్న వైనం వైద్య అధికారుల ఎంట్రీతో సద్దుమణిగిన వివాదం నేడు తన విభాగం సిబ్బంది పై అక్రమంగా చేయి చేసుకున్నాడన్న నేపంతో విధులు బహిష్కరించిన పేషెంట్ కేర్ విభాగం సిబ్బంది రంగ ప్రవేశం చేసిన పోలీసులు.. విధుల బహిష్కరణను విరమణ చేసి స్టేషన్ రావాలంటు అక్కడ నుండి వెళ్ళిపోయిన సీఐ..

# ప్రేమించినవాడు దక్కలేదని 11 రాష్ట్రాల్ని వణికించింది!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 24**

ప్రేమించినవాడు దక్కలేదని చెన్నైలో సాఫ్ట్ వేర్ ఉద్యోగి రెనే జోషిల్డా దేశంలోని 11 రాష్ట్రాల్ని వణికించింది. సహోద్యోగి ప్రేమను తిరస్కరించడంతో ప్రతీకారం తీర్చుకోవాలని పెద్ద ప్లాన్ వేసింది. అతడి పేరుతో నకిలీ ఈ-మెయిల్ ఐడీలు సృష్టించి పలు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ స్కూళ్లు, ఆస్పత్రులు, స్టేడియంలకు బాంబు బెదిరింపులు పంపించింది. ఈ క్రమంలో ఓసారి తన ఒరిజినల్ ఐపీ నెంబర్ నుంచి ఫేక్ ఈ-మెయిల్ ఓపెన్ చేయడంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు.

# బ్లాక్ బాక్స్ భారత్‌లోనే వుంది!

పూనే : నివాస్ న్యూస్ ప్రతినిధి ఈ నెల ఆరంభంలో అహ్మదాబాద్‌లో సంభవించిన విమాన ప్రమాదానికి సంబంధించిన బ్లాక్ బాక్స్ భారత్‌లోనే వుందని, దాన్ని విచారణ నిమిత్తం విదేశాలకు పంపలేదని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు మంగళవారం తెలిపారు. ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఎఎఐబి) ప్రస్తుతం దాన్ని పరిశీలిస్తోందని చెప్పారు. చివరి నిముషంలో విమానంలో ఏం జరిగిందో తెలియచేసే సమాచారం నమోదయ్యే ఆ బ్లాక్ బాక్స్ ఇటువంటి ప్రమాదాల సమయంలో దర్యాప్తుకు దోహదపడుతుంది. ఈ దుర్ఘటనపై విచారణ కోసం బ్లాక్ బాక్స్‌ను విదేశాలకు పంపిస్తున్నారని వస్తున్న వదంతులను మంత్రి తోసిపుచ్చారు. బ్లాక్ బాక్స్ దేశంలోనే వుందని స్పష్టం చేశారు. దాన్నుండి డేటా ఎప్పుడు బయటకు వస్తుందని ప్రశ్నించగా, అది చాలా సాంకేతికతతో కూడిన అంశమని వ్యాఖ్యానించారు. ఎఎఐబి దానిపై దర్యాప్తు చేస్తోంది కదా, ముందు ఆ ప్రక్రియను కొనసాగనివ్వండిఅనిఆయన చెప్పారు. కేంద్ర పౌర విమానయాన శాఖ, ఫిక్కితో కలిసినిర్వహిస్తున్న హెలికాప్టర్లు, చిన్న విమానాలసదస్సుకు ఆయన హాజరయ్యారు.

# "నకిలీ విత్తనాలతో రైతు బతుకు తాకట్టు...! పీడీ యాక్ట్ నిందితులపై ఎందుకు వర్తింపరు..?"


## మల్టీ నేషనల్ దళారుల మాఫియా ఘరానా మోసం..!

## రైతులను మోసం చేసిన నరరూప రాక్షసులకు శిక్షలు ఏవీ..!

## పిట్ట శ్రీనివాస్ రెడ్డి సుప్రీంకోర్టు న్యాయవాది







13:04

Current Status

Case closed

Date of Action

24/06/2025

Remarks

The Role of General Administration Department is to forward your grievance to the concerned Department Hence Your grievance is forwarded to the Home Department, Telangana Secretariat, Hyderabad for taking necessary action

Officer Concerns To

Officer Name

J.ARUN KUMAR (Joint Secretary to GAD)


Organisation name

Government of Telangana

Contact Address

Dr. B.R. Ambedkar Telangana Secretariat

Email Address



प्रधान मंत्री कार्यालय PRIME MINISTER'S OFFICE 19 JUN 2025 डाक अनुभाग/DAK SECTION

(168)

To,

Honourable Prime minister of India. (bharath)

Telangana State, Hydrabad

Respected Sir,

Sub- Request to file PD ACT case against Godavarthi Narasimha Murthy S/o late shivayya r/o Nugur venkatapuram -507136 MULUGU DIST. As he sold fake maize seeds to farmers and cheated the ryots and earned crores of rupees. and some ryots committed suicide.

It is most humbly submitted that Godavarthi Narasimha Murthy is selling fake maize seeds to farmers since so many years and cheating innocent people. The innocent farmers asked to pay the compensation amount as they incurred heavy losses. Some farmers namely kachelapu Purna chandar Rao and Madhu Krishna resident chirutha palli Village due to heavy financial problems due to the supply of fake seads and heavy debts went into depression, committed suicide. On complaint PS nugur venkatapuram police filed a case Abetment to commit suicide. In crime No.69 of 2025 registered for the offences punishable u/s section 318(4) BNS 2023 Section 19 of the SEEDS ACT 1966 and u/s 3(1)(r)(s) Sc,St Act 1989 The Godavarthi Narasimha Murthy fell down the cut down the reserve forest in marikala Grama panchayath near Sudibaka village grabbed two hundred acres land under Benami names and cultivating the land. He is damaging environment and natural resources through cutting and felling the heavy trees in the forest. He is lending money on micro finance loans with 5% to 10% interest without any licences in agency tribal schedule area. He is alienataing the assets of from debtors without any due process of law. His loan amount will become double in the one year and recovering the money by force. Innocent people, needy people under inevitable conditions obtained loans from Godavarthi and became SCAPE GOATS as he is torturing harrassing as a GHOST to recover the loans at exhorbitant rates of interest. Some people committed suicide due to his henchmen tortured for recovery of loan amount in the name of GIRI GIRI which facts never came to limelight. In the month of May 2025 dismantled the cement

**నివాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి జూన్ 24:**

విత్తనాల మోసం, వృక్షహత్యలు, గంజాయి రవాణా, బినామీ భూ కబ్జా !

వీరప్పన్ స్మగ్లింగ్ గ్యాంగ్ నీడలో నేడు వెంకటాపురం కన్నాయిగూడెం అడవులు!

తెలంగాణ రాష్ట్ర ములుగు జిల్లా, వెంకటాపురం, వాజేడు, కన్నాయిగూడెం మండలాల్లో గత కొన్నిరోజులుగా వేలాది ఎకరాల భూముల్లో నకిలీ విత్తనాల సరఫరాతో రైతులను ముంచిన బహుళజాతీయ సంస్థల దళారుల గుట్టురట్టు అవుతోంది ఈ మోసం వల్ల రైతులు అప్పులు చేసి నష్టపోయి, మందు తాగి ఆత్మహత్యలు చేసుకున్న దారుణ ఘటనలు వెలుగుచూశాయి.

ప్రధాన ఆరోపణలు:

గోడవర్తి నరసింహమూర్తి, ముడుంబా శ్రీనువాసు అనే దళారులు ఈ కుట్రకు కేంద్ర బిందువుగా పేర్కొనబడ్డారు.

మల్టీ నేషనల్ కంపెనీల విత్తనాలు సరఫరా చేసి విత్తన నిష్పత్తిలో నకిలీ మేళవింపులు చేసి రైతులను మోసగించారు.

వీరి వల్ల చందర్ రావు, మధు, కృష్ణపురం రైతులు తీవ్రంగా నష్టపోయి ఆత్మహత్యకు పాల్పడ్డారు.

అయినప్పటికీ అధికార యంత్రాంగం BN S 108 సెక్షన్ కింద కూడా నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయకుండా ఈ దళారులను రక్షిస్తోంది.

పిట్టా శ్రీనివాసరెడ్డి వినతి:

సుప్రీం కోర్టు న్యాయవాది, బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకుడు అయిన పిట్టా శ్రీనివాసరెడ్డి, గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి పిర్యాదు సమర్పించారు. ఈ మేరకు ప్రధాన మంత్రి స్పందించి, రాష్ట్ర ప్రభుత్వానికి కఠిన చర్యలు తీసుకోవాలని సూచనలు పంపారు.

పర్యావరణం పైనా దళారుల దాడి:

వెంకటాపురం రిజర్వ్ ఫారెస్ట్‌లో, అనుమతులు లేకుండా వందలాది చెట్లు నరికించి పర్యావరణాన్ని హరించారు.

ఇది షెడ్యూల్ -5, ఏజెన్సీ ప్రాంత tribal rights చట్టాలకు వ్యతిరేకం, రాజ్యాంగ విరుద్ధం.

బినామీ పేర్లపై భూములు లాక్కొని సాగు చేసుకుంటున్నారు.

గంజాయి మాఫియా - విద్యార్థుల మత్తు వ్యసనం:

ఈ దళారులే ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల నుండి గంజాయి తరలింపు చేస్తూ, హైదరాబాద్, వరంగల్కు రవాణా చేశారు.

విద్యార్థుల జీవితాలు నాశనం చేస్తూ, చాక్లెట్ల రూపంలో గంజాయి సరఫరా చేశారు.

కోట్లాది రూపాయలు సంపాదించిన మాఫియా బ్యాచ్ దేశ ఆర్థిక వ్యవస్థకే విఘాతం కలిగిస్తోంది.

అక్రమ ద్రవ్య లావాదేవీలు - నకిలీ నోట్లు:

నకిలీ నోట్ల వ్యాపారం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను కుంగదీసే కుట్ర జరుగుతోందని శ్రీనివాసరెడ్డి తెలిపారు.

వీరందరిపై పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేసి, అరెస్ట్ చేసి జైల్లో వేయాలన్నదే ఆయన డిమాండ్.

ప్రభుత్వానికి హెచ్చరిక:

ప్రధానమంత్రి కార్యాలయం చర్యలు సూచించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే... ఇది రైతులకు మిగిలే మిగిలిన ముంచు సంకెళ్లు ?

రైతుల న్యాయం కోసం - బాధ్యులపై పీడీ యాక్ట్ నమోదు చేసి, నష్ట పరిహారం ఇవ్వాలి ?

వెళ్తే ముందు ఆలోచించండి - ఈ ప్రజలే మన దేశ భవిష్యత్తు!

"బత్తెరను వెలిగించేది కిరసనో,
కళను వెలిగించేది మనసో,
కానీ రైతు గుండెను చించేది మోసమే!"

నకిలీ విత్తనాల మాయలో మట్టిచేరిన జీవితాల పట్ల

ప్రభుత్వం మౌనంగా ఉన్న ప్రతిసారి- ప్రజాస్వామ్యపు విత్తనమే వాడిపోతుంది.

డిమాండ్స్:

రాష్ట్ర ప్రభుత్వం త్వరిత విచారణ,

పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు,

బాధిత రైతులకు నష్టపరిహారం - ఇన్సూరెన్స్ చెల్లింపు,

పర్యావరణ పరిరక్షణకు కమిటీ నియామకం,

గంజాయి మాఫియాపై ఎన్ఎస్జీ స్థాయి దర్యాప్తు చేపట్టాలి.

# వన మహోత్సవాలు ప్రారంభించిన చైతన్య టెక్నో స్కూల్...(గ్రీన్ ఇండియా మిషన్)..






**నివాస్ న్యూస్ ప్రతినిధి**

సఖినేటిపల్లి జూన్ 24: డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేదిపాలెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు గ్రీన్ ఇండియా మిషన్ను ఎంపీపీ వి మల్లిబాబు ప్రారంభించినారు. పాఠశాల ఆవరణంలో విద్యార్థులు, ప్రిన్సిపాల్, ఎంపిపి లు మొక్కలు నాటి గ్రీన్ ఇండియా శ్లోకన్స్ తో వన మహోత్సవాలు ప్రారంభించారు. చైతన్య విద్యాలయం పిల్లలకు మొక్కలు పంచి, నటించారు. మొక్కలను నాటే గ్రైండ్ ను ఎంపిపి మల్లిబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాద్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లు 30 రోజుల్లో తేల్చేస్తాం

## హైకోర్టును గడువు అడిగిన రాష్ట్ర ప్రభుత్వం
## కోటా ఖరారైన 60 రోజుల్లో ఎన్నికలు నిర్వహిస్తాం ఎన్నికల సంఘం
## సర్పంచ్‌ల పదవీకాలం ముగిసేలోపే జరపాలి కదా?ఇంకెంతకాలం?: హైకోర్టు
## సుప్రీంకోర్టు నిర్దేశించిన ట్రిపుల్ టెస్ట్ మేరకే చర్యలు తీసుకున్నామని ప్రభుత్వ వివరణ
## మాజీ సర్పంచ్‌ల పిటిషన్లపై తీర్పు రిజర్వు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 24**

హైదరాబాద్, జూన్ 24 స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా వివిధ వర్గాలకు రిజర్వేషన్లు ఖరారు చేసి, ప్రకటించడానికి 30 రోజుల గడువు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు విజ్ఞప్తి చేసింది. 30 రోజుల్లో తన బాధ్యతలను నెరవేర్చి రాష్ట్ర ఎన్నికల సంఘానికి(ఎసఈసీ) తమ సమ్మతి(కాంకరెన్స్) తెలియజేస్తామని చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను నెరవేర్చాక 60 రోజుల్లో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేస్తామని ఎన్నికల సంఘం హైకోర్టుకు తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ విషయంలో అటు రాష్ట్ర ప్రభుత్వానికి, ఇటు ఎన్నికల సంఘానికి ఆసక్తి కొరవడిందని పిటిషనర్లు అయిన మాజీ సర్పంచులు హైకోర్టుకు నివేదించారు. నల్గొండ జిల్లా తాకట్లెపల్లి మండలం పీకే మల్లేపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచి కొప్పుల పార్వతి, నల్గొండ జిల్లాలోని మరో ఐదుగురు తాజా మాజీ సర్పంచులు గ్రామ పంచాయతీ ఎన్నికలు సత్వరమే నిర్వహించాలని కోరుతూ 2024 జనవరి 31న పిటిషన్లు దాఖలు చేశారు. సదరు పిటిషన్‌లు పలుమార్లు వాయిదాపడి తాజాగా సోమవారం జస్టిస్ టీ మాధవీదేవి ?ఏకసభ్య ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చాయి. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది జె.ప్రభాకర్ వాదించారు. "2024 జనవరి 31తో పంచాయతీల పదవీకాలం పూర్తయింది. ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం, ఎస్ఈసీ చొరవ చూపించడం లేదు. ఆలస్యానికి కారణం తాము కాదంటూ పరస్పరం ఒకరిపై ఒకరు నెపం వేసుకుంటున్నారు. పంచాయతీల పదవీకాలం ముగిసే లోపే ఎన్నికలు నిర్వహించాలని రాజ్యాంగం, పంచాయతీరాజ్ చట్టం నిర్దేశిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ముందుకు రాకపోతే రాష్ట్ర ఎన్నికల సంఘం హైకోర్టును ఆశ్రయించాలని సుప్రీంకోర్టు ఒక తీర్పులో పేర్కొంది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆ పని ఎందుకు చేయడం లేదు?" అని న్యాయవాది ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏఏజీ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపించారు. ఎన్నికల



నిర్వహణలో ఆలస్యమైన మాట వాస్తవమే అయినప్పటికీ దానికి బలమైన కారణాలు ఉన్నాయని చెప్పారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడానికి సుప్రీంకోర్టు నిర్దేశించిన ట్రిపుల్ టెస్ట్ పద్ధతిలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, దానికి కొంత సమయం పట్టిందని తెలిపారు. సుప్రీం చెప్పినట్లుగా కేవలం రిజర్వేషన్లు నిర్ధారించేందుకే డెడికేటెడ్ బీసీ కమిషన్ వేశామని, శాస్త్రీయంగా బీసీల లెక్కలు తీశామని, ఇక రిజర్వేషన్ల ప్రకటనే మిగిలిందని వివరించారు. మరో 30 రోజుల సమయం ఇవ్వాలని కోరారు. 30 రోజుల్లో చేసి తీరతామని, మళ్లీ గడువు పొడిగింపు అడగకుండా ఉండటానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు. రాష్ట్ర ఎన్నికల సంఘం తరఫున సీనియర్ న్యాయవాది జి.విద్యాసాగర్ వాదించారు. రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ప్రకటించి సమ్మతి తెలియజేసిన తర్వాత 60 రోజుల్లో ఎన్నికలు పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. వాదనలు విన్న ?ధర్మాసనం పంచాయతీల పదవీ కాలం పూర్తయి ఏడాదిన్నర కావొస్తోందని గుర్తు చేసింది. రీజనబుల్ టైం అంటే ఎంత అని ప్రశ్నించింది. పదవీకాలం ముగిసే లోపే ఎన్నికలు పెట్టాలని రాజ్యాంగం నిర్దేశిస్తున్న విషయాన్ని గుర్తు చేసింది. తీర్పును రిజర్వు చేస్తున్నట్లు ప్రకటించింది.

# విమానం గాల్లో ఉండగా కుప్పకూలిన ఎయిర్ ఇండియా సిబ్బందివారితో పాటు మరో ఐదుగురు ప్రయాణికులకూ అస్వస్థత

## లండన్ నుంచి ముంబై వస్తున్న ఎయిర్ ఇండియా విమానంలో ఘటన
## ఐదుగురు ప్రయాణికులు, ఇద్దరు సిబ్బందికి అస్వస్థత
## వికారం, తల తిరగడంతో ఇబ్బందిపడిన ప్రయాణికులు
## ముంబైలో దిగాక నలుగురికి వైద్య సహాయం
## ఫుడ్ పాయిజనింగ్ కారణమై ఉండొచ్చని అనుమానం

ముంబై/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 24

లండన్ నుంచి ముంబై వస్తున్న ఎయిర్ ఇండియా విమానంలో సోమవారం పలువురు ప్రయాణికులు, సిబ్బంది అస్వస్థతకు గురికావడం కలకలం రేపింది. విమానం గాల్లో ఉండగానే కొందరికి వికారం, తల తిరగడం వంటి లక్షణాలు కనిపించాయి. ఈ ఘటనపై ఎయిర్ ఇండియా దర్యాప్తు ప్రారంభించింది లండన్‌లోని హీత్రూ విమానాశ్రయం నుంచి ముంబైకి బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం ఏఐ 130లో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రయాణం మధ్యలో ఐదుగురు ప్రయాణికులు, ఇద్దరు విమాన సిబ్బంది అనారోగ్యానికి గురైనట్టు ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. వీరంతా వికారం, కళ్లు తిరగడం వంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొంది. అంతకుముందు ఆరుగురు క్యాబిన్ సిబ్బందితో సహా మొత్తం 11 మంది అస్వస్థతకు గురైనట్లు వార్తలు వచ్చాయి. అయితే, ఎయిర్ ఇండియా మాత్రం ఏడుగురు మాత్రమే అనారోగ్యానికి గురయ్యారని ప్రకటించింది. విమానం ముంబైలో సురక్షితంగా ల్యాండ్ అయిన వెంటనే ఎయిర్ ఇండియా వైద్య బృందాలు సిద్ధంగా ఉండి బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించాయి. అస్వస్థత కొనసాగిన ఇద్దరు ప్రయాణికులు, ఇద్దరు క్యాబిన్ సిబ్బందిని తదుపరి పరీక్షల నిమిత్తం విమానాశ్రయంలోని వైద్య గదికి తరలించి, చికిత్స అనంతరం డిశ్చార్జ్ చేసినట్టు ఎయిర్ ఇండియా వెల్లడించింది. ఈ ఘటనకు కచ్చితమైన కారణాలపై దర్యాప్తు జరుపుతున్నామని,




ఈ విషయాన్ని నియంత్రణ సంస్థకు తెలియజేశామని ఎయిర్ ఇండియా ప్రతినిధి తెలిపారు. ప్రాథమిక అంచనాల ప్రకారం, ఫుడ్ పాయిజనింగ్ కారణంగానే ఈ పరిస్థితి తలెత్తి ఉండవచ్చని భావిస్తున్నారు. సాధారణంగా క్యాబిన్ ప్రెషర్ తగ్గడం వల్ల కూడా ఇలాంటి లక్షణాలు కనిపిస్తాయని, అయితే అలాంటప్పుడు ఆక్సిజన్ మాస్కులు వాటంతట అవే కిందకు వస్తాయని ఒక నిపుణుడు అభిప్రాయపడ్డారు. ఈ విమానంలో అలా జరగలేదని, కాబట్టి ఫుడ్ పాయిజనింగే ప్రధాన కారణంగా ఉండొచ్చని ఆయన విశ్లేషించారు. కాగా, ప్రయాణికులకు ఆహారం వడ్డించిన తర్వాతే పైలట్లు భోజనం చేస్తారని, వారు ఎవరూ అస్వస్థతకు గురికాలేదని తెలిసింది. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ఏడాది పాలనలో ఎస్సీ ఎస్టీ సంక్షేమానికి తూట్లు పొడిచిన కూటమి ప్రభుత్వం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

చీరాల : ప్రభుత్వం యోగా డే లు కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీల వెల్ఫేర్ డే లు జరపాలని కుటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన ముగించుకున్న వారి సంక్షేమ కార్యక్రమాలను పక్కన బెట్టిందని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. మంగళవారం చీరాల దళిత మహాసభ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నీలం మాట్లాడుతూ సామాజిక న్యాయానికి పాతరేసి వందల కోట్ల ప్రజాధనం యోగాంధ్ర పేరుతో ఖర్చు చేయటం కూటమి ప్రభుత్వ సనాతన ధర్మ పరిరక్షణ ప్రమోషన్ లో భాగమేనన్నారు. సాక్షాత్తు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రకాశం జిల్లాలోనే ఏడాదిగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరగవలసిన జిల్లాస్థాయి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సమావేశం ఒక్కసారి కూడా జరగలేదన్నారు. నక్సలైట్లతో ప్రభుత్వ చర్చలు సందర్భంగా అప్పటి ప్రభుత్వం దళితుల భూ సమస్యలపై అంగీకరించిన కోనేరు రంగారావు కమిటీ జీవోలు అమలుకు జిల్లా స్థాయిలో డిప్యూటీ కలెక్టర్ ఉన్న ఒక్క దళితుని భూమి ఫిర్యాదు కూడా పరిష్కరించడం జరగలేదన్నారు.గత ప్రభుత్వం అమలు చేయని ఎస్సీ,ఎస్టీ బీసీ కార్పొరేషన్లను పునరుద్ధరిస్తామని చెప్పి ఆయా కార్పొరేషన్లకు చైర్మన్ లను సభ్యులను నియమించింది కానీ ఎస్సీ కార్పొరేషన్ కు కేటాయించిన 431 కోట్ల రూపాయలలో కూడా ఒక్క రూపాయి కూడా ఎస్సీలకు ఇవ్వలేదన్నారు.

# జగన్ బుల్లెట్ ప్రూఫ్ కార్ సీట్ చేసిన పోలీసులు

**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్**

జూన్ 24 మాజీ ముఖ్యమంత్రి జగన్ బుల్లెట్ ప్రూఫ్ కారు గుంటూరు జిల్లా నల్లపాడు పోలీసులు సీజ్ చేశారు తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయానికి వెళ్లిన పోలీసులు ఇన్చార్జి అప్పిరెడ్డికి నోటీసు అందజేశారు. అనంతరం జగన్ బుల్లెట్ ప్రూఫ్ కార్ ను సీజ్. చేసి తీసుకెళ్లారు జగన్ వెంట పాల పర్యటనలు సింగయ్య ఆ కారు కింద పడి చనిపోయినట్లు వీడియోలో ఉందని నిన్న పోలీసులకు వెల్లడించారు




# తల్లైనా తగ్గేదేలేదు.. ..



కన్నడ బ్యూటీ ప్రణీత అందం..అభినయం చూసి టాలీవుడ్ లో పెద్ద హీరోయిన్ అవుతుందని భావించారంతా. ఆ తరహాలో కొన్ని సినిమాలు చేసింది. స్టార్ హీరోలతో తెరను పంచుకోవడంతో ఆరోజు కాకపోతే తర్వాతైనా పెద్ద స్టార్ కాకుండాపోతుందా? అని ఓ సెక్షన్ ఆడియన్స్ విశ్వసించారు. కానీ అది జరగలేదు. 'బావ' సినిమాతో లాంచ్ అయిన బ్యూటీ అటుపై ఆరేడు సినిమాలు చేసి టాలీవుడ్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఎక్కడ నుంచైతే వచ్చిందో మళ్లీ అక్కడికే తిరోగమనం చెందాల్సి వచ్చింది. మధ్యలో బాలీవుడ్..కోలీవుడ్ లో కొన్ని సినిమాలు చేసింది. కానీ మాతృభాషలో దక్కిన గుర్తింపు ఇంకె భాషలో దక్కలేదు. ఈ క్రమంలో వ్యాపార వేత్త నితిన్ రాజు తో ప్రేమలో పడింది. కొన్నాళ్ల పాటు ప్రేమ అటుపై పెళ్లి సంగతి తెలిసిందే. ఇటీవలే ఓ బిడ్డకి జన్మనిచ్చింది. ఈ నేపథ్యంలో ప్రణీత సినిమా కెరీర్ ముగిసినట్లే అని అంతా భావించారు. పెళ్లైంది. ..పిల్లకి తల్లైంది ఇక కుటుంబ జీవితానికే అంకితమవుతుందని భావించారు. కానీ అమ్మడు మ్యాకప్ వేసుకోవడం లో వెనుకడుగు వేయలేదు. పెళ్లి చేసుకున్నా సినిమాల్లో కొనసాగింది. భర్తని ఒప్పించి తనకిష్టమైన రంగం వైపు రాణించాలనే కొర్కెను నెరవేర్చుకుంటుంది. మరోవైపు సోషల్ మీడియా వేదికగా సెగలు తగ్గలేదు. ఎప్పటికప్పుడు ఇన్ స్టా వేదికగా హాట్ ఫోటోలతో వెడెక్కిస్తూనే ఉంది. తల్లి అయింది కాబట్టి ఈసారైనా ఆ వేగం తగ్గుతుందని అంతా భావించారు. కానీ తగ్గేదేలే అంటూ దూసు కుపోతుందని తాజా ఫోటో చూస్తే అర్ధమవుతుంది. బీచ్ లో బికినీలో దిగిన ఓ ఫోటో ఒకటిప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. బ్లాక్ కలర్ హాట్ బికినీ లో అలా వాక్ చేసుకుంటో వస్తోన్న వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# తమన్నా ఇదే కరెక్ట్ రూట్ అనుకుంటే మాత్రం..!


సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. రెండు దశాబ్దాల నుంచి కథానాయికగా రాణించడం అన్నది చాలా పెద్ద టాస్క్. సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. శ్రీ సినిమాతో మొదలైన ఆమె కెరీర్ ఇప్పటికీ తన పాత్రలతో అలరిస్తుంది. సినిమా పట్ల తమన్నాకి ఉన్న ప్యాషన్, అంకిత భావమే ఆమెను ఇక్కడిదాకా తీసుకొచ్చిందని చెప్పొచ్చు. ఒకప్పుడు స్టార్స్ అందరితో కలిసి నటించిన తమన్నా ఇప్పుడు సెలెక్టెడ్ సినిమాలు చేస్తుంది. బాలీవుడ్ లో వెబ్ సిరీస్ లతో కూడా అలరిస్తున్న అమ్మడు సౌత్ లో మాత్రం తన మార్క్ చాటే సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. లేటెస్ట్ గా తమన్నా ఓదెల 2 సినిమాలో నటించింది. అశోక్ తేజ డైరెక్ట్ చేసిన ఈ సినిమాకు సంపత్ నంది అన్నీ తానై నడిపించాడు. ఓదెల కమర్షియల్ ఫ్యాక్టర్స్ ని పక్కన పెడితే తమన్నా చేసిన ఈ అటెంప్ట్ కి ఆడియన్స్ ఇంప్రెస్ అవుతున్నారు. అంతేకాదు తమన్నా ఈ రూట్ లోనే వెళ్తే బెటర్ అని భావిస్తున్నారు. ఓదెల 2 కథ ఇదివరకు చాలా సినిమాల కథలను పోలి ఉ ఒదన్న టాక్ ఉన్నా తమన్నా ఇలానే ఫిమేల్ సెంట్రిక్ కథలతో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసే పాత్రలు చేస్తే బాగుంటుందని అనుకుంటున్నారు. తమన్నాలో ఉన్న అసలు నటి ఇలాంటి సినిమాలు చేసినప్పుడు మాత్రమే బయటకు వస్తుంది. ఐతే ఓదెల 2 సినిమా చేస్తున్న టైం లో తమన్నా కూడా ఇక మీదట లేడీ ఓరియెంటెడ్ సినిమాలే అది కూడా కాస్త డిఫరెంట్ గా ఉండేలా ప్లాన్ చేయాలని అనుకున్నదట. ఓదెల 2 అటెంప్ట్ కి తమన్నా వరకు మంచి మార్కులే పడ్డాయి. ఐతే నెక్స్ట్ సినిమాల్లో కథా బలం కూడా బాగుండే సినిమాలు చేస్తే తను పెట్టే ఎఫర్ట్ కి మించిన రిజల్ట్ వచ్చే ఛాన్స్ ఉంటుంది.



ఐతే ఇన్నేళ్ల కెరీర్ లో ఇప్పటికీ తమన్నాని లీడ్ రోల్ లో పెట్టి సినిమాలు చేస్తున్నారు

# స్టార్ హీరో డాటర్.. స్టన్ అయ్యేలా

బాలీవుడ్ సినిమా ప్రపంచంలో ఇటీవల కాలంలో స్టార్ హీరోలకు సంబంధించిన ఫ్యామిలీ మెంబర్స్ సినిమాల్లోకి కాస్త ఎక్కువగానే ఎంట్రీ ఇస్తున్నారు. ముఖ్యంగా స్టార్ డాటర్స్ అయితే నేటితరం గ్లామర్ హీరోయిన్స్ కి ఏ మాత్రం తక్కువ కాకుండా అడుగుపెడుతూ ఉండడం విశేషం. ఇక గత కొంత కాలంగా సైఫ్ అలీ ఖాన్ కూతురు కూడా గ్లామరస్ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును అందుకునే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న ఫోటోలకు కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఎలాంటి ఫోటోలు పోస్ట్ చేసిన కూడా నిమిషాల్లో వైరల్ అవ్వాల్సిందే. సారా అలీ ఖాన్ ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీ లో చాలా బిజీగా ఉన్న హీరోయిన్స్ లలో ఒకరు. మొదట బద్రీనాథ్ సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఆ తర్వాత సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా నేటి తరం యువ హీరోలతో అవకాశాలు అందుకుంటోంది. ఇక అప్పుడప్పుడు బికినీ అందాలతో కూడా షాక్ ఇస్తోంది. సోషల్ మీడియాలో కూడా ఈ బ్యూటీకి ఈ మధ్యకాలంలో ఫ్యాన్ ఫ్లవర్స్ ఒక్కసారిగా పెరిగి పోయారు. ఆమె పోస్ట్ చేస్తున్న ఫోటోలు చూస్తే ఎవరికైనా సరే దిమ్మతిరగాల్సిందే. రీసెంట్ గా మోకాళ్ళ మీద కూర్చుని ఉన్న ఒక ఫొటోలో చాలా స్టైలిష్ గా కనిపించింది. సారా గతంలో ఎప్పుడూ లేని విధంగా దర్శనమివ్వడంతో పాటు



పాటు ఒక అర్థవంతమైన క్యాప్షన్ కూడా ఇచ్చింది. నేను నా మోకాళ్ళమీద లేను.. కానీ ప్రస్తుతం డైమండ్స్ దొరుకుతున్నాయి అంటూ వివరణ ఇచ్చింది.

# నివాస్ సినిమా న్యూస్

# జిల్లనిపించిన గురు బ్యూటీ



విక్టరీ వెంకటేష్ నటించిన గురు చిత్రంతో తెలుగు వారికి పరిచయమైంది రితికా సింగ్. పాత్ర స్వభావానికి తగ్గట్టు రితిక మాస్ అప్పీల్ రఫ్ నేచర్ ఆ మూవీకి పెద్ద ప్లస్ అయ్యాయి. నటిగా మంచి మార్కులే వేసారు క్రిటిక్స్. కానీ ఎందుకనో రితిక తెలుగు సినీపరిశ్రమలో క్లిక్ కాలేదు. ప్రస్తుతానికి తమిళంలోనే అడపాదడపా నటిస్తోంది. ఏడాది కాలంగా ఆశించినంత పెద్ద అవకాశాల్ని అయితే అందుకోలేదు. అయితే ఇతర నాయికలకు ధీటుగా సోషల్ మీడియాలో కొన్ని టీజింగ్ వీడియోలు ఫోటోలను షేర్ చేస్తూ అభిమానుల్ని ఆటపట్టిస్తోంది.